# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 11, నవంబర్ 2024 | 16 పేజీలు


## ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత సిరిసిల్లలో 20 మంది నేతన్నల బలవన్మరణం**

**చనిపోయిన దంపతుల పిల్లలను చదివిస్తా**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు**

2 లో..



సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 10, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో సిరిసిల్లలో నేతన్నలు 20 మంది మృత్యువాత పడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు అన్నారు.



2లో...

కమీషన్ల కోసం రైతులను బలి పెడతారా?

మిత్తీతో సహా వడ్ల పైసలన్నీ కేంద్రమే ఇస్తోంది

కాంగ్రెస్ వచ్చాక ఆలయాలను కూల్చడానికి ప్రత్యేక దళాలను దింపారా?

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

## బోనస్ తప్పించుకోడానికే కొనుగోళ్లలో జాప్యం

కరీంనగర్, ప్రభాత వార్త: కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ పైసలివ్వకుండా తప్పించుకోవడానికి వడ్ల కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. బ్రోకర్ల నుండి కమీషన్లు దండుకునేందుకు రాష్ట్ర రైతుల ప్రయోజనాలను బలి పెడుతున్నారని ధ్వజమెత్తారు.



## మద్యం ట్రాన్స్ పోర్ట్ సిండికేట్‌లో సిబ్బంది పెత్తనం

**బయటి వాహనాలకు నో ఎంట్రీ**

**కోట్లకు పడగలెత్తిన అవుట్ సోర్సింగ్ సిబ్బంది**

కరీంనగర్ బ్యూరో, ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధికంగా ఆదాయం మద్యం అమ్మకాల ద్వారా వస్తుంది. ఈ విషయం చాలా వరకు అందరికీ తెలిసిందే.. మరి అటువంటి మద్యం పంపిణీకి కేంద్రంగా ఉన్న కరీంనగర్ ఐఎంఎల్ డిపో లో భారీగా అవినీతి, గోల్‌మాల్ జరుగుతున్నట్లు సమాచారం. లిక్కర్ కంపెనీల నుండి ఐఎంఎల్ డిపోకు ఎంత మద్యం వచ్చిందో తెలుసుకోవాలంటే అది చాలా కష్టమైన పని అని అధికారులు,సిబ్బంది చెప్తుండటం గమనార్హం. అవినీతిని కూడా ఏక్కడ దొరకకుండా చేయగలుగుతం అనే విషయంలో వారికి వారే సాటి.. ఐఎంఎల్ డిపో అధికారులు, అందులో పనిచేసే సిబ్బంది కూడా బినామీ పేర్ల మీద లిక్కర్ తరలించడానికి అవసరమైన ట్రాన్స్ పోర్ట్ వాహనాలు కలిగి ఉండటం విశేషం..ట్రాన్స్ పోర్ట్ మాఫీయాను ఎవరు నడిపిస్తున్నారు.

2 లో..



## అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిన కళాశాల మైదానం



కన్నెత్తైన చూడని ఖాకీలు.. ఇక్కట్లకు గురవుతున్న వాకర్స్

2 లో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: విద్యాబుద్దులు నేర్చుకుని, సమాజంలో నడవడిక గల పౌరులుగా సమాజంలో తల ఎత్తుకుని జీవించవల్సిన నేటి తరం యువతి, యువకులు మద్యానికి.. మత్తు పదార్థాలకు బానిసలై, విచ్చలవిడి ప్రవర్తనతో కళాశాల మైదానాన్ని అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మార్చడంతో, ఉదయాన్నే మైదానానికి వచ్చే వాకర్స్, విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## శవానికి చికిత్స చేశారని ఆరోపిస్తూ ఆందోళన

మెటుపల్లి, ప్రభాతవార్త: మెటుపల్లి పట్టణంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లిన యువకుడు మృతి చెందగా.. శవానికి చికిత్స చేశారని మృతుని భార్య, బంధువులు ఆసుపత్రి ఎదుట శనివారం రాత్రి నుండి ఆదివారం మధ్యాహ్నం వరకు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. మృతుని బంధువుల కథనం ప్రకారం.. భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన జవ్వాజి జలంధర్ (28) అనే యువకుడు మెటుపల్లి మండలం సతక్కపల్లి గ్రామంలో బంధువుల ఇంట్లో ఉండగా శనివారం జ్వరం, ఫీట్స్ రావడంతో మెటుపల్లి పట్టణంలోని శ్రీ గణేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం అడ్మిట్ అయ్యాడు.

8లో...

ఆసుపత్రి ఎదుట పోలీసుల బందోబస్తు



# అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిన కళాశాల మైదానం

మొదటి పేజి తరువాయి...

పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాత్రివేళల్లో గుర్తు తెలియని వ్యక్తులు విచ్చలవిడిగా బాటిళ్లు తెచ్చుకుని తాగడం, ఆ సీసాలను పగులగొట్టడం, ఎక్కడ పడితే అక్కడ వాడేసిన కండోమ్‌లను పాడేయడం, మైదానాన్ని డంపింగ్ యార్డుల మారుస్తున్న కార్యకలాపాలపై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఇలాంటి సంఘటనలు జరుగుతుండడంతో, ఉదయం మైదానానికి వాకింగ్ కోసం, ఆటలు ఆడుకోవడం కోసం, ఆ పక్కనే ఉన్న ఒపెన్ జిమ్‌లో వ్యాయమం చేయడం కోసం వచ్చేవారు తీవ్రం ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుంది. రాత్రి వేళల్లో కొంత మంది వ్యక్తులు జన్మదిన వేడుకలు, దావాత్‌లతో పాటు రాత్రి వేళల్లో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహించడంతో కళాశాల మైదానం అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయింది. ఇది ఇలా ఉండగా, మద్యం సేవించిన తర్వాత తాగిన మైకంలో ఆ సీసాలను పగులగొట్టడంతో, ఉదయం వాకింగ్ చేసేవారికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని వాకర్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఎక్కడ చూసిన మైదానంలో మద్యం సీసాలు, ప్లాసిక్ పేపర్లు, ప్లాస్టిక్ గ్లాస్‌లు, విచ్చలవిడిగా కండోమ్‌లు, బహిరంగంగా ఓపెన్ జిమ్ పక్కన, వాకింగ్ ట్రాక్ పక్కన పడేస్తుండడంతో, మైదానానికి వచ్చేవారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలంగా ఈ సంఘటనలు నిత్యం జరుగుతున్న కళాశాల నిర్వాహకులు, మున్సిపల్ అధికారులు, స్థానిక పోలీసుల దృష్టికి తీసుకువెళ్లిన ఎవరు ఈ రోజు వరకు పెద్దగా పట్టించుకున్న పాపాన పోలేదని, ప్రజలు బాహటంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్, పోలీస్ అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యంతోనే క్రీడా



మైదానంపై నిఘా కొరవడడంతో ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలు యదేచ్ఛంగా, ఇష్టానుసారంగా కొనసాగుతున్నాయని, పట్టణ ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైన స్థానిక మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది కళాశాల మైదానంపై ఢేఘా కండ్లతో రాత్రివేళల్లో దృష్టి సారించి, మైదానంలో జరుగుతున్న చీకటి కార్యకలాపాలను అరికట్టాలని హుజురాబాద్ పట్టణ ప్రజలు, వాకర్స్, క్రీడా అభిమానులు పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న కొన్ని జంటలను పట్టుకుని వదిలేసినట్లు, ఆ చుట్టుపక్కల వారు ఘంటపథంగా చెబుతున్నారు. అలాంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటేనే, ఇలాంటి సంఘటనలు మరోమారు పునరావృత ం కావని, ప్రజలు వాపోతున్నారు.

# బోనస్ తప్పించుకోవడానికే కొనుగోళ్లలో జాప్యం

మొదటి పేజి తరువాయి...

ఏడాది పాలనపై కాంగ్రెస్ పార్టీ ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించడంపైనా బండి సంజయ్ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు చేసుకుంటున్నారు? 6 గ్యారంటీలు అమలు చేశారని విజయోత్సవాలు చేసుకుంటున్నారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500 లు ఇచ్చారని విజయోత్సవాలు చేసుకుంటారా? వృద్దులకు రూ.4 వేల ఆసరా పెన్షన్ ఇచ్చారని చేసుకుంటారా? పేదలకు ఇండ్లు ఇచ్చారని చేసుకుంటారా? దేనికోసం విజయోత్సవాలు అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. ఆదివారం బండి సంజయ్ కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు వద్ద బీజేపీ నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. వడ్ల కొనుగోలులో రైతులు పడుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు."నేషనల్ హైవేపైన వడ్లు పోశారు? ఎన్నాళ్లయింది? వడ్లు కొంటున్నారా? బోనస్ ఇచ్చారా? కనీస మద్దతు ధర ఇస్తున్నారా? తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లు కొంటున్నారా?అని అడిగారు. నెలరోజులైనా వడ్లు కొనడం లేదని, అడ్డికి పావుశేరు బ్రోకర్లకు అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు కూడా నేటికీ పూర్తిగా ప్రారంభించలేదన్నారు..ఈ వానా కాలం సీజన్ లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గత నెల (అక్టోబర్) ఒకటో తేదీ నుండే వడ్లు కొనుగోలు చేస్తామని ప్రకటించారనీ తెలిపారు..7,572 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినం, అక్టోబర్ నెలలోనే 8 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేస్తామని చెప్పారనీ కానీ చేయడం లేదన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే వడ్ల కొనుగోలు ప్రారంభమై 40 రోజులైందన్నారు.. ఏక్కడ చూసినా కొనుగోలు కేంద్రాల్లో వడ్లు రాశులుగా పోసరాన్నారు.. అక్కడ జాగాలేక, టార్పాలిన్ కవర్లు లేక రోడ్లపై రాశులు పోసిన ద్రుశ్యాలే కన్పిస్తున్నయన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 7,572 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పుడు,6017 కేంద్రాలు మాత్రమే ఓపెన్ చేసరాన్నారు.. ఇంకా 1724 కేంద్రాలు ఇంకా ఓపెనే చేయలేదన్నారు.. గత ఏడాది ఇదే సమయానికి 2 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొన్నరనీ తెలిపారు. ఈసారి లక్ష మెట్రిక్ టన్నులు కూడా కొనలేదన్నారు.. అందుకే నేను పదేపదే చెబుతున్న, రైతులు, తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయిందని అన్నారు... ... మీరు రైతుల నుండి ఎన్ని వడ్లు కొంటే అన్ని పైసలు కేంద్రమే ఇస్తోందన్నారు..గత పదేళ్లలో వడ్ల కొనుగోలు కోసమే లక్ష కోట్ల రూపాయలకు పైగా తెలంగాణకు చెల్లించిందన్నారు.. అంతెందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొన్న రబీ సీజన్ లో 48 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేసి రైతులకు 10 వేల 547 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తే,అంతకంటే కేంద్రం వడ్డీతోసహా 10 వేల 549 కోట్లు చెల్లించిందన్నారు..ఈ ఖరీఫ్ సీజన్ లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండిస్తే, బహిరంగ మార్కెట్ అవసరాలకు 40 లక్షల వడ్లు పోతే, మిగిలిన 55 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలుకు సంబంధించి పైసలన్నీ చెల్లించేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉందన్నారు..చివరకు వడ్ల కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం బయట నుండి అప్పు తీసుకుంటే... ఆ డబ్బులకు మిత్తీ కూడా కేంద్రమే వడ్డీ చెల్లిస్తోందన్నారు.. బోనస్ ఇవ్వకుండా తప్పించుకోవడానికి, కమీషన్లు దండుకోవడానికి రైతుల ప్రయోజనాలను బలి పెడుతున్నారన్నారు..ఇయాల్టికి కూడా ఇంకా 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు... రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఇస్తామని చెప్పి... గతంలో ఇచ్చే 10 వేలు కూడా ఇయ్యకుండా ఎగ్గొడితిరనీ ఆగ్రహం వ్యక్తం చేశారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు వడ్లన్నీ కొనాల్సిందే. బోనస్ చెల్లించాల్సిందేనని తెలిపారు.. తరుగు, తాలు, తేమ లేకుండా కొనాల్సిందే అని తెలిపారు. అట్లాగే ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల గత 40 రోజులుగా తెచ్చిన వడ్లను అడ్డికి పావుశేరుకు బ్రోకర్లకు అమ్ముకుని మోసపోయిన రైతులకు పరిహారం కూడా అందించాలన్నారు..

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మొదటి పేజి తరువాయి...

సిరిసిల్ల పట్టణంలో ఆర్థిక ఇబ్బందులతో చనిపోయిన యువజంట కుటుంబ సభ్యులను కెటిఆర్ ఆదివారం రాత్రి పరామర్శించారు. చనిపోయిన దంపతుల పిల్లలతో కెటిఆర్ మాట్లాడుతూ నా పిల్లలాంటివారు..దైర్యంగా ఉండాలని అదైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎంత వరకు చదివితే అంత వరకు చదివించే బాద్యత తనదేనని చెప్పారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సిరిసిల్లలో పనులు లేక నేత కార్మికులు చనిపోతున్నారని ఆవేదన వ్యకం చేశారు. బిఆర్ఎస్ హయంలో అంతకు ముందు పరిశ్రమ మంచిగా నడిచేదని కాంగ్రెస్ వచ్చిన తరువాత పట్టించుకునే వారు కరువయ్యారని మండిపడ్డారు. సరిగ్గా ఏడాది క్రితం కామారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ బిసీ డిక్లరేషన్ పేరిట రాష్ట్రంలోని అన్ని బలహీన వర్గాల కుటుంబాలకు అందమైన రంగులకళను చూపెట్టారని, ఐదేండ్లలో బిసీ అభ్యున్నతికి లక్ష కోట్లు ఖర్చు పెడుతామని, కుల వృత్తులను ఆదరిస్తామని సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్ తెస్తామని కెసిఆర్ కంటే నేతన్నలకు అధికంగా ఆర్డర్లు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి పొడిచిన వెన్నుపోటుతో సిరిసిల్లలో 20 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. నెలకు 25 వేలు సంపాదించే యువజంట ఏడాదిగా ఎలాంటి పనిలేక అప్పులు కావడంతో దిక్కులేని దుస్థితిలో ఉరి వేసుకున్నారని పెర్కోన్నారు. తిరిగి సిరిసిల్లలో ఆత్మహత్యల పరంపర కొనసాగుతుందని మొత్తం రాష్ట్రంలో 34 మంది చనిపోయారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. వృత్తిదారులపై ప్రేమ ఉంటే పించన్ 4 వేలు చేయాలని, మహిళలకు 2500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పుల పాలై అన్ని అమ్ముకుని పిల్లలను అనాదలుగా చేసి ఆ జంట చనిపోయిందన్నారు. ఇంకా ఎంత మది చనిపోతే సిగ్గస్తదని ప్రభుత్వాన్ని



ప్రశ్నించారు. సిరిసిల్లలో తాను ఎమ్మెల్యేగా ఉండడం ఇబ్బందైతే ఇక్కడి ప్రజలపై ప్రేమ కలుగుత లేదంటే ఆ ఎమ్మెల్యే పదవిని రేపు వదిలేస్తానని కెటిఆర్ తెలిపారు. ఎమ్మెల్యే పదవి పెద్ద ముచ్చట కాదని ఈ రకంగా పగబట్టినట్లు ఒక మంచిగా నడుస్తున్న పరిశ్రమను చితికివేసే విదంగా కక్షగట్టి శాడిస్టులాగా చేయడం ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. యువజంట ఆత్మహత్య చేసుకున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డికి సిరిసిల్లపై కోపం, పగ కేవలం నావల్లనే అయితే ఎమ్మెల్యే పదవికి కావాలంటే రాజీనామ చేస్తానని చెప్పారు. బతుకమ్మ చీరలు, క్రిస్మస్ చీరలు రద్దు చేయడంతో నేత కార్మికులు పని లేకుండ పోయిందన్నారు. ఇప్పటికైన మానవత్వంతో స్పందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. పిల్లలను చూస్తే బాద కలుగతుందని వారు ఎంతవరకు చదివితే అంతవరకు చదివిస్తానని తెలిపారు. సిరిసిల్లకు న్యాయం చేసేవరకు ఎంతవరకైనా పోరాటం చేస్తానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్యా, పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు గూడూరి ప్రవీన్ పాల్గొన్నారు.



# మద్యం ట్రాన్స్ పోర్ట్ సిండికేట్‌లో సిబ్బంది పెత్తనం

మొదటి పేజి తరువాయి...

ఎవరి కనుసన్నల్లో కొనసాగుతుందనే నిజ నిజాలు బయటకు రావాల్సి ఉంది. ప్రతిరోజు డిపో నుండి మద్యం దుకాణాలకు, మద్యం రవాణా చేసే వాహనాలు ముందుగా సిబ్బంది కి సంబంధించిన వాహనాలు లోడ్ అయిన తర్వాతే మిగతా ట్రాన్స్ పోర్ట్ వాహనాలకు మద్యం లోడ్ చేస్తారు. ఎవరైనా అడిగితే వారిని బెదిరిస్తూ మద్యం తరలింపులో జాప్యం చేస్తుండటం వారికి వెన్నతో పెట్టిన విద్య.. వారు అనుకుంటే తప్పు అయిన కరెక్ట్ లేదంటే ఆ వాహనం అక్కడి నుండి బయటకు వెళ్లదు. ఆన్లైన్ పేమెంట్లు, సీరియల్ నెంబర్లు సిబ్బంది



ఆన్లైన్లో ఎంట్రీ చేసేటప్పుడే వారి వాహనాలు రవాణా చేసే మద్యం దుకాణాల చలాన్లను ముందుగా ఎంట్రీ చేసి తర్వాతే మిగతా వాటినీ ఎంట్రీ చేస్తారు.కరీంనగర్ ఐఎంఎల్ డిపోలో ఇంత అవినీతి జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదంటే...వారికి కూడా ప్రతి నెల భారీగానే ముడుపులు వెళ్తున్నాయనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి....అక్కడ పనిచేసే సిబ్బందికి వాహనాలు కొనేంత సంపాదన ఎక్కడిది... మద్యం టెండర్లలో వైన్ షాపు దక్కించుకునే అంత పెట్టుబడి ఎవరిచ్చారు. వారికి జీతం కంటే,ముడుపులే ఎక్కువ ముడుతునాయని సమాచారం. బయట వాహనాలను మద్యం తరలింపులో నో ఎంట్రీ అని చెబుతూనే అక్కడి సిబ్బంది వాహనాలకు మాత్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.. ఈ గోల్ మాల్ అంత కూడా ఐఎంఎల్ డిపో షాడో ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు తెలుస్తోంది... ఆ బినామీ ఎవరికి సందేహం రాకుండా ముడుపులు అధికారులు చెప్పిన ప్రాంతాలకు తరలిస్తూ ఉంటాడు...ఏదైనా అవసరం అయితే డైరెక్ట్ ఆ అధికారి కోసం సిన్ లో కి ఆ షాడో రంగప్రవేశం చేసి, అంతా చక్కబెడుతూ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.... కరీంనగర్ ఐఎంఎల్ డిపో లో జరుగుతున్న గోల్ మాల్ పై ఉన్నతాధికారుల వాటాలు, డిపో మేనేజర్,సిబ్బంది వాటాలపై పూర్తిస్థాయిలో కమిటీ వేసి విచారణ జరిపితే నిజాలు బయటపడే అవకాశం ఉంది.

## తాటిచెట్టు పై నుండి కింద పడి గీత కార్మికుడి మృతి

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన కక్కెర్ల కిష్టస్వామి (55) అను గీత కార్మికుడు రోజు వారి లాగే ఆదివారం సాయంత్రం కల్లు తీసుకు రావడానికి వెళ్ళాడు. చీకటి పడుతున్నా ఇంకా కిష్టస్వామి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు వెళ్లి వెతకగా తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు జారి కింద పడి చనిపోయి ఉండడం చూసి గోల్లుమన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తాటి చెట్టుపై నుండి కింద పడి మరణించిన సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు కొడుకులు సంతానంగా ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు.



# కులగణన జరిగితేనే బీసీలకు సామాజిక న్యాయం

**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్**

**-బాధిత కుటుంబాన్ని పరామర్శ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కులగణన మాదిరిగానే దేశంలో కూడా జనగణన మరియు కులగణన జరిగితేనే బీసీలకు రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం దక్కుతాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు తండ్రి పర్శ నర్సయ్య మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాలలో ఎన్నికల సందర్భంగా అక్కడ ప్రచారం నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. దేశ వ్యాప్తంగా జాతి జనగణలో బీసీ కులగణన జరిగితేనే దేశంలో సామాజిక న్యాయం జరుగుతుందని మొదటి నుండి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. బీసీ కులగణన జరిగితే దేశంలోని జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజ్యాంగబద్ధం, చట్టబద్ధమైన హక్కులు కల్గుతాయన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఓబీసీ అని చెప్పుకుంటూనే ఓబీసీ కార్డు పేరుతో ప్రధాన మంత్రి పదవి అదిష్టించి ఓబీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. జార్ఖండ్ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ కులం పేరుతో ఈ దేశాన్ని చీలుస్తున్నారని, దేశ భద్రతకు అది ఒక సవాలులాంటిదని ప్రధాన మంత్రి మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో విభిన్న మతాలు, విభిన్న జాతులు, వేలాది కులాలు ఉన్నాయన్నారు. దేశంలో ఒకే కులం, ఒకే మతం ఎప్పుడు లేదని ఎవరి కులం ఎవరు మతం చెప్పుకునేటువంటి ఎస్సీ,ఎస్టీ కులాల లెక్కలు తీసినప్పుడు లేని దేశ భద్రత, కేవలం బీసీ కులాల కులగణన తీసినప్పుడే దేశ భద్రత దెబ్బతింటుందాని ప్రశ్నించారు. దేశంలో బీసీ,ఎస్సీ,ఎస్టీలకు వారి జనాభా దామాషా ప్రకారం బీసీలకు వాటా దక్కాలన్నారు. బీసీ బిడ్డగా ప్రధాని బీసీల పట్ల అండగా నిలువాలన్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, జిల్లా అధ్యక్షులు వీనబోయిన మల్లేశ్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కులుకచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి సంఘం కేంద్ర అధ్యక్షులు విక్రమ్‌గౌడ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## శబరిమలకు పాదయాత్రగా వెళ్లిన అయ్యప్ప భక్తుడు

**-రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం**

**- అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర**

వేములవాడ, ప్రభాతవార్త.



శబరిమలకు పాదయాత్రగా వెళ్లిన వేములవాడ పట్టణానికి చెందిన అయ్యప్ప భక్తుడు వంగపల్లి హరీష్ (28) శనివారం ఆంధ్రప్రదేశ్‌లోని పెనుగొండ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వంగపల్లి హరీష్ భౌతిక కాయాన్ని వేములవాడలోని ఆయన ఇంటికి తీసుకు రాగా, కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. హరీష్ భౌతిక కాయాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సందర్శించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. పాదయాత్రగా వెళ్లిన అయ్యప్ప భక్తుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన మృతి పట్ల అయ్యప్ప మాలాధారణ స్వాములు, అయ్యప్ప భక్తులు సంతాపం ప్రకటించారు. అనంతరం ఆశ్రునయనాల మధ్య హరీష్ అంతిమ యాత్ర కొనసాగింది.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడి

**- బొజ్జమర్లగుట్టలో పేకాట ఆడుతున్ననలుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్**

**- పరారీలో మరో ఇద్దరు వ్యక్తులు - రూ.11,560 నగదు, 4 సెల్‌ఫోన్ల స్వాధీనం**

పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త.



పేకాట స్థావరంపై పెద్దపల్లి టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేశారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కలమద్దికుంట గ్రామ శివారులోని బొజ్జమర్ల గుట్ట స్థలంలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు పెద్దపల్లి ఎఎస్ఐ రామస్వామి, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి పేకాట స్థానంపై దాడులు చేశారు. ఈ దాడిలో నలుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ వారిలో కల్లెం జితేందర్ రెడ్డి, వట్టు లక్ష్మీనారాయణ, ఇప్పలపల్లి రవీందర్, దుగ్గంపూడి రవీందర్ రెడ్డి ఉన్నారు. మరో ఇద్దరు పేకాట రాయుళ్లు సది, నాగరాజులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 11,560 రూపాయల నగదు, 4 సెల్‌ఫోన్లను, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వ్యక్తలను, స్వాధీనం చేసుకున్న నగదు, మొబైల్ ఫోన్స్‌ను పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో తదుపరి విచారణ నిమిత్తం అప్పగించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ రామస్వామి, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది మహేందర్, సునీల్, శరత్ పాల్గొన్నారు.

## కోడి పందెం నిర్వాహకుల అరెస్టు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని చందోళి గ్రామ శివారులో కోళ్ల పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్,హెడ్ కానిస్టేబుల్ నర్సింగరావు,కానిస్టేబుల్ వేణు,హోంగార్డు జితేందర్‌లు కలిసి చెందోళి గ్రామానికి వెళ్లి అక్కడ కోళ్ల పందాలు నిర్వహిస్తున్న వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నించగా నలుగురు వ్యక్తులు దొరకగా వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు కోళ్లను,నగదు 6200 స్వాధీనం చేసుకున్నారు.మరికొందరు వ్యక్తులు అక్కడి నుండి పారిపోయారని తెలిపారు.

## కుల గణన సామాజిక సర్వేను స్వాగతిస్తున్నాం

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కుటుంబ సర్వే ను స్వాగతిస్తున్నామని ధర్మ సమాజ్ పార్టీ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి అవునూరి సతీష్ అన్నారు . సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య ,రాజకీయ, ఉపాధి సర్వే తో సబ్బండ వర్గాల ప్రజల సామాజిక ప్రగతికి కావాల్సిన వాటాను ప్రతి ఒక్కరు సంపాదించుకోవచ్చు అని కుల గణన స్పష్టంగా తెలుస్తుందన్నారు. కుల గణన కు సంపూర్ణ మద్దతుకు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో మేమంతా పోరాడుతామని అన్నారు అన్ని వర్గాల ప్రజలందరూ సర్వేకు వచ్చే సిబ్బందికి పూర్తి వివరాలు అందించాలని కోరారు.

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కొడిమ్యాల మాజీ జెడ్పిటిసి పునుగోటి ప్రశాంతి-కృష్ణరావు కుమార్తె



అర్చన వివాహం మిత్రా రావుతో జగిత్యాల వీరుపాక్షి గార్డెన్‌లో జరుగగా ఇట్టి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సీనియర్ మంత్రి గొడిశెల రాజేశంగౌడ్

## నీటి సమస్యలు తీర్చాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలో గత వారం రోజుల నుండి మిషన్ భగీరథ నల్ల నీళ్లు రాక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఓ ఒక్క సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు గానీ ప్రత్యనామ ఏర్పాట్లు చేసే పరిస్థితులు లేవని కౌన్సిలర్ మాడవేని నరేష్ అన్నారు. ఈ సందర్భంగా గత 40సంవత్సరాల చరిత్ర కలిగిన కోరుట్ల వాగు పుంపుహౌజ్ ద్వారా నీటి సరఫరా చేయడం జరిగిందన్నారు. భూగర్భ జలాలు అడుగంటిని రోజుల్లో కూడా మన కోరుట్ల పంపుహౌజ్ ద్వారా తాగునీటిని సరఫరా చేశారని, ప్రజలు తీవ్రమైన మంచినీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదన్నారు. ఇప్పటికైనా కోరుట్లఎమెల్యే సంజయ్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్‌లు స్ప ందించి సమస్య పరిష్కరించాలని కోరారు

## బ్లూకోర్ట్ పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



ఈనెల 9వ తేదిన ఆకుల రమేష్ పిసి, క్రాంతి కుమార్ హెచ్‌జి బ్లూకోర్ట్ విధులు నిర్వహిస్తున్న సమయంలో బోయినిపల్లి గ్రామ శివారులో ఒక వ్యక్తి అనుమాన స్పందంగా కనబడ్డాడు. అతని వద్దకు వెళ్ళి వివరాలు తెలపగా అతడు బ్లూ కోర్ట్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించి బూతులు తిడుతూ తన చేతిలో ఉన్న బీరు సీసా పగలకొట్టి పొడుస్తానని బెదిరించాడు. సదరు కానిస్టేబుల్ తప్పించుకున్నారు. ఆ వ్యక్తి పేరు తెలుసుకోగా మల్యాల గ్రామానికి చెందిన కనగర్తి సాయి కుమార్ అని తెలిసింది. ఆ వ్యక్తి పై కానిస్టేబుల్ రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కెకె

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామానికి చెందిన బాధిత కుటుంబాన్ని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు తండ్రి పర్శ నర్సయ్య మృతి చెందగా చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్, నాయకులు పాపగారి రాజుగౌడ్, నాయకులు చింతల రవీందర్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఏమిగ్రేషన్ ఆక్ట్ 1983 చట్టానికి సవరణలు చేయాలి

**- ప్రవాసి భారతీయ భీమా యోజన కార్మికులందరికీ అందరికీ వర్తింపజేయాలి**

**- ప్రవాసి మిత్రా లేబర్ యూనియన్ రాష్ట్ర నాయకులు స్వదేశ్ పరికిపండ్ల**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఏమిగ్రేషన్ ఆక్ట్ 1983 చట్టానికి సవరణలు చేయాలని ప్రవాసీ మిత్రా లేబర్ యూనియన్ రాష్ట్ర నాయకులు స్వదేశ్ పరికిపండ్ల పేర్కొన్నారు.నవంబర్ 8,9,10వ తేదిలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం,ఆగ్రా వేదికగా జరుగుతున్న మూడు రోజుల అంతర్జాతీయ వలస కార్మిక చట్టాల ద్వారా (నేపాల్ అండ్ ఇండియా) వలస కార్మికుల రక్షణ మీద అవగాహన,బిడబ్ల్యూఐ సాస్క్ నేపాల్,భారత్‌లో నిర్వహిస్తున్న ప్రాజెక్టు కార్యక్రమాల పునచ్చరణ సమావేశం హోటల్ గంగారతన్‌లో నిర్వహిస్తున్న సమావేశానికి తెలంగాణ నుండి ప్రవాసీ మిత్రా లేబర్ యూనియన్ రాష్ట్ర నాయకులు స్వదేశ్ పరికిపండ్ల,నిజాంబాద్ జిల్లా కో ఆర్డినేటర్ అడ్వకేట్ దీకొండ కిరణ్ పాల్గొన్నారు.సందర్భంగా స్వదేశీ పరికిపండ్ల మాట్లాడుతూ తెలంగాణ నుండి పెద్ద ఎత్తున గల్ఫ్ దేశాలకు వలస పోవడమే కాక ఇటీవల కాలంలో కొత్తగా ఇజ్రాయెల్,జపాన్,జర్మనీ,పోలండ్,ఇటలీ,మాల్టా లాంటి దేశాలకు వలసలు మొదలయ్యాయి అన్నారు.అలాగే ఏమిగ్రేషన్ ఆక్ట్ 1983 చట్టానికి కీలక సవరణలు చేయాలని,గల్ఫ్ దేశాల్లో ఆకస్మిక మరణాల పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ,ప్రవాసీ భారతీయ భీమా యోజన పిబిబివై కార్మికులందరికీ వర్తింపజేయాలని,సహజ మరణం చేర్చాలని యూనియన్ ద్వారా కోరారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన 4 ప్రధాన నిర్ణయాలను దీకొండ కిరణ్ వివరించారు.గల్ఫ్ కార్మికులు దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు పరిహారం.గల్ఫ్ కార్మికుల స్థితిగతుల అద్యాయనానికి అడ్వైజరీ కమిటీ ఏర్పాటు ప్రజాభవన్‌లో కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల కోసం ప్రత్యేకంగా ప్రవాసి ప్రజావాణి కౌంటర్ ఏర్పాటు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్ల అడ్మిషన్లలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం ఇవ్వడం కీలక పరిణామం అని అన్నాడు.వాతావరణం మార్పుల ప్రభావం వల్ల అసంఘటిత,నిర్మాణ రంగ,వలస కార్మికులు తీవ్ర దుష్పరిణామాలు రాబోయే రోజుల్లో ఎదుర్కొంటున్నారు కావున ప్రపంచ వ్యాప్తంగా జస్ట్ ట్రాన్సిషన్ అనే అంశంపై చర్చించారు.ఈ కార్యక్రమంలో బిడబ్ల్యూఐ దక్షిణాసియా పాలసీ అధికారి రాజీవ్‌శర్మ ఇంటింటి సర్వేలో విదేశాలకు వలస వెళ్లిన వారి వివరాలు సేకరించడం గొప్ప విషయం అని అన్నారు.ప్రోగ్రాం ఆఫీసర్ ప్రేరణా ప్రసాద్,షాగుప్తా ఢిల్లీ ప్రతినిదులు,నేపాల్ దేశ,కేరళ,తమిళనాడు,ఒడిషా,ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర కార్మిక సంఘాల నాయకులు జయవిద్యాల పాలమూడు వలస హక్కుల నేత మహబూబ్‌నగర్ జిల్లా,సామ్రాట్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## తేమశాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి అదేరోజు రవాణా చేపట్టాలి

**రఘునాథపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :**



ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ శేఖర్ రిజ్వాన్‌పాషా అన్నారు. ఆదివారం మండలంలోని కోమల్ల గ్రామంలో పర్యటించి ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంను, గ్రామంలోచేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించారు. ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. రైతులు సమర్పించిన పత్రాలను పరిశీలిస్తూ కేంద్రానికి ధాన్యం తీసుకవచ్చిన ప్రతీరైతు వద్ద ముందుగానే కావాల్సిన పత్రాలు తీసుకోవాలని తేమశాతం వచ్చే వరకు రైతుధాన్యం పరిశీలిస్తూ రైతు ఎదురుగానే తేమశాతం నమోదు చేయాలన్నారు.

## కులగణన సర్వేలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్

**పాలకుర్తి, నవంబరు 10 ప్రభాతవార్త :**



పాలకుర్తి మండలం తొర్రూరు (జె) గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కులగణన సర్వేను జనగామ అదనపు కలెక్టరన పింకేష్‌కుమార్ ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సర్వే అధికారులు, ఎన్యుమరేటర్లకు తగిన సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎంఈవో నర్సయ్య, మాస్టరన ట్రైనర్ సూర్యప్రకాష్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## సర్వేలో వ్యక్తిగత గోప్యతకు నష్టం వాటిల్లే అంశాలపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రాష్ట్ర ప్రభుత్వం కులగణన సమస్యపై ఇంటింటి సర్వే చేస్తున్న అంశాలలో వ్యక్తిగత గోప్యతకు నష్టం వాటిల్లే అంశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు సిహెచ్.రాజారెడ్డి అన్నారు. కులగణన సర్వే సమస్య మంచిదే అయినా దానికి సంబంధించిన అంశాల వరకే పరిమితమైతే బాగుంటుందన్నారు. సైబర్ నేరాలు బాగా పెరుగుతున్న ఈ సమయంలో ఫోన్ నంబరు, ఆధార్‌కార్డు నంబర్లు, బ్యాంకు ఖాతాలు సంబంధించిన అంశాలు కోరడంతో ఇవి సైబర్ నేరగాళ్లకు తెలిస్తే నష్టం జరుగుతుందని, కొంతమంది ఇబ్బంది పడుతున్నారన్నారు. కులగణన సర్వేకు ఆస్తులు, అప్పులు అవసరం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, వ్యక్తిగత గోప్యత బహిర్గత పర్చవలసిన అవసరం లేదని న్యాయస్థానాలు తెలిపాయన్నారు. కొందరు పూర్తి సమాచారం చెప్పడానికి చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని ప్రభుత్వం గమనించి వెంటనే వీటిపై వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని కోరుతున్నామన్నారు.

## సభ్యత్వ నమోదుతో టీడీపీకి పూర్వ వైభవం

**రఘునాథపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :**

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఆశయ సాధనలో టీడీపీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ సీఎం నారాచంద్రబాబు సమక్షంలో 2024-26సంవత్సరానికి తెలంగాణలో సభ్యత్వ కార్యక్రమం టీడీపీ కి పూర్వ వైభవం తెస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రం అన్నారు. ఆదివారం మండలంలోని నిడిగొండ గ్రామంలో మర్లపాటి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేశం, ఉమ్మగోని నర్సయ్య, ఎండి.జాంగీర్, మండల ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు, భాస్కర్, సీనియర్ నాయకులు జ్యోతి లక్ష్మీనారాయణ మాల మల్లేశం, బస్సాటి తానాజీ, తోడి యాదగిరి, కాటా శ్రీశైలం, దేవర శ్రీశైలం, బాలరాజ్, ఎండి.అఫ్జల్, సుధాకర్,శ్రీనివాస్ పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలో డిసెంబర్ 1నుండి సీపీఎం పార్టీ జగిత్యాల జిల్లా 3వ మహా సభలు జరగనున్నాయని ఈ మహా సభలను విజయవంతం చేయాలని సీపీఐఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఐ పార్టీ బీట్ మార్కెట్ సివిల్ సప్లై వేర్ హౌజింగ్ కార్పోరేషన్ హమాలీ యూనియన్, కోరుట్ల పట్టణ ట్రాన్స్‌పోర్ట్ హమాలీ యూనియన్ 2శాఖల మహాసభలు బీట్ మార్కెట్ ఆవరణలో ఎం.ఎ.చౌదరి అధ్యక్షతన జరుగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర సాయిలు, పోశెట్టి, రాజు, మల్లయ్య, గౌరి, గంగారాం, శంకర్, రమేష్, వెంకటాచారిలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఫిర్యాదు

**కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త**



బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీయం రేవంత్‌రెడ్డి, మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై పోలీసు స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. మూసి నది ప్రక్షాళన పేరుతో అసభ్య పదజాలంతో దూషించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి వెంకట్‌రెడ్డిలు తమ మాటాలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1998-2001సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. విద్యార్థులు చేపట్టిన ఆటపాటలు అందరికీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అడుగడుగునా దగా పడుతున్న పత్తి రైతు

**- ధర,తూకంలోనూ మోసపోతున్న వైనం -ఎలక్ట్రానిక్ కాంటాల కాలంలోనూ పాత కాంటాలతోనే తూకం**

గొల్లపల్లి,ప్రభాతవార్త :





రేయనక,పగలనక,ఎండనకా,వాననకా ఆరు గాలం కష్టించి పనిచేసి పత్తిని పండించిన రైతన్న దళారీల చేతిలో మోసపోక తప్పడం లేదు.మొదటి దఫా పత్తిని ఏరి అవసరాల కోసం అమ్ముకుందామంటే అందుబాటులో ఉన్న జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు ప్రారంభించక పోవడం దూర ప్రాంతాలకు వెళ్లి అమ్మే పరిస్థితి లేకపోవడంతో రైతులు దళారీలను ఆశ్రయించి పత్తిని అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది.స్థానిక వ్యాపారులతో పాటు మహారాష్ట్ర నుండి వచ్చిన దళారీలు పత్తిని కొనుగోలు చేస్తుండడంతో తూకంలో మోసపోతూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపురం,ఆత్మకూర్, దమ్మన్న పేట,చెందోళి,చిల్వాకోడూర్, దట్నూర్, తిర్మలా పూర్,గోవింద్‌పల్లి,గొల్లపల్లి గ్రామాలలో పత్తిని ఎక్కువగా పండించారు.పత్తిని కొనుగోలు చేయడానికి దళారీలు గ్రామానికి ఒక వ్యక్తి చొప్పున పెట్టుకొని వారి ద్వారా కొనుగోలు చేస్తున్నారు.తద్వారా వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.ఇంత టెక్నాలజీ కాలంలోనూ ఎలక్ట్రానిక్ కాంటాలు వినియోగిస్తుండగా వారు మాత్రం పాత కాంటాలు వినియోగిస్తూ రైతులను మోసం చేస్తున్నారు. కాంట బాట్లపైన తూనికల కొలతల అధికారులు ప్రతి సంవత్సరం తనిఖీ చేసి వాటిపైన సీలు వేస్తారు కానీ వారు వాడుతున్న కాంటాలకు అధికారులు తనిఖీ చేసిన సీలు లేకపోవడం తాడులతో కట్టి తూకం వేయడంతో క్వింటాల్‌కు ఐదు నుండి 10 కిలోలు అదనంగా తూకం వేసుకుంటున్నారని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలోని జిన్నింగ్ మిల్లులో కొనుగోలు చేస్తుండగా ఇప్పటి వరకు ప్రారంభించకపోవడం దూర ప్రాంతాలకు వెళ్లకపోవడంతో దళారుల ఆశ్రయించి తీవ్రంగా రైతులు నష్టపోతు న్నారు.సిసిఐ నిర్ణయించిన ధరల ప్రకారం క్వింటాలుకు పొడుగు రకం గింజ పత్తి 7521 రూపాయలు,చిన్న రకం గింజ పత్తి రూ.7121 రూపాయలు ఉండగా గ్రామంలో రైతులకు 6300 నుండి 6500 వరకు చెల్లిస్తున్నారు. ఒకవైపు తూకంలో మోసం ధర తక్కువతో క్వింటాల్‌కు 500 నుండి 700 వరకు నష్టపోతు న్నారు.వేల రూపాయలు ఖర్చుపెట్టి పత్తిసాగు చేసిన రైతులకు ఒకవైపు దిగుబడి రాక ఇబ్బంది పడుతుంటే దళారీల చేతిలో నిలువు దోపిడికి గురవుతున్నారు.నిత్యం గ్రామాల్లో నుండి వ్యానులలో పత్తి తరలిపోతున్న అధికారులు కాంటాలు,లైసెన్సులు,పరిశీలించకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారు.అధికారులు స్పందించి కాంటాలను పరిశీలించి రైతులు నష్టపోకుండా చూడాలని కోరుతున్నారు.

## విద్యార్థులందరికీ ఉచితంగా నాణ్యతతో కూడిన సమాన విద్యను అందించాలి

**- పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ కేంద్రంలో పిడిఎస్‌యు విప్లవ విద్యార్థి అమరవీరులకు ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ,ప్రైవేట్,కార్పొరేట్ విద్య అంటూ దేశంలో అసమానతలతో కూడిన విద్య విధానాన్ని పెంచి పోషిస్తూ కొనసాగిస్తున్నారని, తక్షణమే విద్యార్థులందరికీ కుల,మత,ఆర్థిక తారతమ్య బేధాలు లేకుండా ఉచితంగా నాణ్యమైన ఒకే రకమైన సమాన విద్యను అందించాలని అన్నారు.దేశంలోని దళిత, గిరి జన,బడుగు, బలహీన వర్గాల పేద విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా యూజీసి ఫెలోషిప్స్ అందించకుండా కేంద్రంలో నరేంద్రమోడీ,గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 6500 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్,ఫీజు రియం బర్స్మెంట్ విడుదల చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా కాషాయకరించి విద్యార్థుల్లో కుల,మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు మోక్షిత్,రఘు, మహేష్,వంశీ,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## గుండేటి రాజుకు తెలంగాణ టాలెంట్ పురస్కారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




తెలంగాణ టాలెంట్ ఇన్స్పిరేషన్ అవార్డ్స్ 2024,మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో మైనార్టీస్ వెల్ఫేర్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా జగిత్యాల యునైటెడ్ సొసైటీ,మైక్రో అడ్వాన్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారు వివిధ రంగాల్లో నిష్ణాతులైన సాహితీ వేత్తలు,ఉర్దూ సాహితీ వేత్తలు,కళాకారులకు అందజేస్తున్న పురస్కారాల్లో భాగంగా జగిత్యాలకు చెందిన కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజుకు జగిత్యాల ఎఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ తారిక్ అన్సారీ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మహుముదు,ఖంజియా,ప్రముఖ సినీ గాయకులు ప్రణయ్ కుమార్,ప్రముఖ సినీ గాయకులు ప్రణయ్‌కుమార్,ప్రముఖ ఉర్దూ కవయిత్రి సాజిదా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.సాహితీ వేత్త వీరి అవార్డు పట్ల కవులు, కళాకారులు,సాహితీ వేత్తలు హర్షం వెలిబుచ్చారు.

## ఎంబిబిఎస్ సాధించిన శిరీషకు రూ.10 వేలు అందజేసిన సూరజ్ శివశంకర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నీట్‌లో జాతీయస్థాయి ర్యాంక్ వచ్చిన డాక్టర్ చదువుకు సీటు సాధించిన శిరీషకు జగిత్యాల పట్టణానికి చెందిన సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్ రూ.10 వేల రూపాయలు ఆర్థికసాయం అందించారు.ఆదివాసి గిరిజన బిడ్డ మెడికల్ కాలేజీలో ఫీజు,బుక్స్,హాస్టల్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న ఎంబిబిఎస్ చదువుకు దూరమయ్యే ప్రమాదముందని వార్త పత్రికల ద్వారా తెలుసుకున్న జగిత్యాల పట్టణ సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం తాళ్లగురిజాల గ్రామానికి వెళ్లి కొళ్లపారంలో పనిచేస్తున్న శిరీష తల్లిదండ్రులను కలిసి కుటుంబ సభ్యుల సమక్షంలో ఎంబిబిఎస్ సీటు సాధించిన మానేపల్లి శిరీషకు రూ.10 వేలు అందించారు.జగిత్యాల పట్టణం అంగడిబజార్‌కు చెందిన అలిశెట్టి లక్ష్మణ్ సతీమణి అలిశెట్టి గీతారాణి రూ.2 వేలు,మరొక వ్యక్తి గుప్తదానంగా రూ.3 వేలు విరాళం అందించారు.శిరీష డాక్టర్ అయ్యాక నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని సూరజ్ శివశంకర్ కోరారు.శిరీష తల్లిదండ్రులను సూరజ్ శివశంకర్ అభినందించారు.



# జగిత్యాల వార్త

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు జ్యోతి స్కూల్ విద్యార్థినిలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన 9వ తరగతి విద్యార్థినిలు రాగిణి, మధు ప్రియ ఈనెల 2వ తేదిన హుజురాబాద్‌లో జరిగిన జోనల్ స్థాయి హాకీ పోటీలలో గెలుపొంది,ఈనెల 11న నిజాంబాద్‌లో జరిగే 68వ రాష్ట్ర స్థాయి అండర్ 17 హాకీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు విద్యార్థినిలను అభినందించి రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు,మౌనికరావు,అజిత,రజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో అమ్మపేరుతో చెట్టు

గొల్లపల్లి,ప్రభాతవార్త :




నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల ఆధ్వర్యంలో గొల్లపల్లి నల్లగుట్ట వద్ద రోడ్డుకు ఇరువైపుల అమ్మపేరు మీద ఒక చెట్టు అనే కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటిన యూత్ సభ్యులు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి మండల అధ్యక్షుడు కట్ట మహేష్ మొక్కలు నాటారు.అనంతరం మాట్లాడుతూ అమ్మపేరు మీద చెట్టు నాటడం చాలా సంతోషకరం అని,అమ్మ మనల్ని జీవితాంతం ఎలా రక్షిస్తుందో అలాగే ఒక చెట్టు కూడా మనల్ని మన పర్యావరణాన్ని కాపాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు మహేష్,హరీష్,సంతోష్,అరవింద్, సన్నీ,నితిన్,ఇర్ఫాన్,రాకేష్,సోను,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి గ్రామ పశువైద్యశాలను పరిశీలించిన జడ్పీ చైర్‌పర్సన్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామంలో పాటు చుట్టుప్రక్కల ఉన్నటువంటి మోతె బావజిపల్లి ,గొల్లపల్లె,నర్సింగాపూర్ గ్రామాల రైతులకు ఆటంకం కలగకుండా సుమారుగా 50 సంవత్సరాల నాటి పశువైద్యశాల పూర్తిగా శిథిలావస్థకు చేరగా వెంటనే మరమ్మత్తులు చేపట్టి తక్షణమే పశువుల సంరక్షణ నిమిత్తం రైతులకు అందుబాటులో ఉండే విధంగా వినియోగంలోకి తేవాలి అని దావ వసంతసురేష్ సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్‌గౌడ్,మండల అధ్యక్షుడు ఆనంద్‌రావు,గ్రామశాఖ అధ్యక్షుడు రాంకిషన్ పాక్స్‌చైర్మన్ సాగర్‌రావు, నాయకులు బందెల శేఖర్,సదాశివరావు,వెంకటేశ్వర్‌రావు, రవీందర్‌రావు, శాంతావు రావు,రాకేష్‌రావు,సూతారి మల్లయ్య,నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి

**- నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తా..**
**- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**
**- నరేందర్ రెడ్డి విస్తృత పర్యటన..**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ఎన్నికల సమయంలో నిరుద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు... ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ పట్టణంలో పలు పాఠశాలలను, గ్రంథాలయాలను సందర్శించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈ సందర్భంగా బాన్సు వాడ ఎమ్మెల్యే శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డిని, షబ్బీర్ అలీ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు.. రానున్న పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారి మద్దతు కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ యువతకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు.



ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుదోగులకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని అన్నారు..స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించి వారు సులువుగా ప్రయివేట్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అందులో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు... పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదలకు కృషి చేస్తానని అన్నారు...ఉద్యోగులకు రావాల్సి న పెండింగ్ డీఏలను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయిస్తానని వెల్లడించారు... ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలుకు కృషి చేస్తానన్నారు... ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు... గతంలో ఎమ్మెల్సీ పదవిని రాజకీయాల కోసమే వాడుకున్నారని అన్నారు.. ఎమెల్సీ గా ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు... మోడల్ స్కూల్ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.. పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులు గ్రంథాలయాలకు వెళ్లి అందరూ చదువుకోలేరు కాబట్టి వారి సౌకర్యార్థం ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నామని వెల్లడించారు.. ఈ యాప్ లో దేశంలోని అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉంటుందని తెలిపారు..

## మెట్‌పల్లి వార్త



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## ఓటర్ నమోదు చేసుకోవాలి

**- తహసిల్దార్ ప్రసాద్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలని ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ ప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు అమ్మక పేట, డబ్బా, వర్షకొండ గ్రామాల్లో ఎస్ ఎస్ ఆర్ 2025 ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా గ్రామాలను బి ఎల్ వో ల కేంద్రాలను ఆదివారం పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ 1.1 2025 నాటికి 18 సంవత్సరాల నిండిన వారిని కొత్త ఓటర్ గా నమోదు చేసుకోవచ్చునని, అలాగే మరణించిన వారి పేర్లను తొలగించుట. పెండ్లి అయి ఉండి తల్లి గారి ఇంటి నుంచి అత్తగారింటికి వెళ్లిన వారి గ్రామానికి ట్రాన్స్ఫర్ చేయుట. ఓటర్ కార్డులో ఎలాంటి తప్పులు ఉన్న వాటిని సరి చేసుకోవడానికి ఈ అవకాశం కల్పించడం జరిగిందని వివరించారు. ఈనెల 28 వరకు ఓటర్ నమోదు తొలగింపు ఇతర సవరణలు చేసుకోవచ్చని సూచించారు. ఆయనతోపాటు బిఎల్వోలు సంజీవరాణి, గంగమని, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్స్ మరియు విరుపాక్షి గార్డెన్స్ లలో ఆదివారం రోజున జరిగిన పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు

## సిపిఎం మహాసభను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలో ఈ నెల 17న జరుపతలపెట్టిన సిపిఎం ఏరియా ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని మండల కార్యదర్శి నమిండ్ల స్వామి అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేటలో ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండలాల మహాసభలు తొలిసారిగా నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. హామీలను విస్మరించిన పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు బిల్ల భూపాల్‌రెడ్డి, మొగులూరు శారద, పరికి మధూకర్, ఏనుగుతల నరేష్, జన్ను రమేష్, చీనూరి యాకన్న పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కేంద్రమంత్రి

శంకరపట్నం, ప్రభాతవార్త :

మండలంలోని కొత్తగట్టు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుప్పలుగా ఉన్న వరి ధాన్యాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతుల వరి ధాన్య కొనుగోలు వెంటనే జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు కొనుగోలు కేంద్రాలను గత నెల రోజుల క్రితం ప్రారంభించి ఇంతవరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తలేరని రైతులను ఇబ్బంది పెడుతున్నారని కొన్ని జిల్లాలలో రైతులు పచ్చవడ్లనే దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు దోడ్డు రకము సన్న రకాలకు బోనసు ఇవ్వాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను సర్వనాశనం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రైతులను బాగు చేస్తుందనుకుంటే నాయకులు కమిషన్లకు కక్కుర్తి పడుతుందన్నారు రాష్ట్రానికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని రైతుల నుండి సేకరించే వరి ధాన్యానికి ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయం పై బండి సంజయ్ కుమార్ తనదైన శైలిలో సెటైర్లు వేశారు ప్రభుత్వం ఆరు గారి ఇంటి లను అమలు చేయలేదని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య నాయకులు దొంగల రాములు బిజిలి సారయ్య బోడ అనిల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ప్రశంసా పత్రాలు అందుకున్న లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు

రామగిరి ప్రభాతవార్త :




మాన్పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు లయన్ సాన రామకృష్ణారెడ్డి,లయన్ నల్లవేల్లి శంకర్ లకు ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ వారు ఉత్తమ లయన్స్ క్లబ్ గా ప్రశంసా పత్రాలను ఆదివారం అందజేశారు. సుల్తానాబాద్ లో విజయ ఫోటో ఫామ్ లో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల మీటింగ్లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ కు ఇంటర్నేషనల్ అధ్యక్షులు పంపించిన ప్రశంస పత్రాలను ముఖ్యఅతిథిగా వచ్చిన ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ బాబురావు చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వారు చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ నడిపల్లి వెంకటేశ్వరరావు,మల్టీ మల్టిపుల్ చైర్మన్ హనుమాన్ల రాజిరెడ్డి, రేకుర్తి ఉదారిత కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ సురేష్ ఫాస్టెస్ట్ , గవర్నర్ కోదండరాం, మోర బద్రేశం, ఫాస్టెస్ట్ గవర్నర్స్ డాక్టర్ రేగులపల్లి విజయ శివ ప్రసాద్ ,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

సిరిసిల్ల పట్టణం విద్యానగర్, గీత నగర్ లో మెడికవర్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ కార్మిక క్షేత్రం సిరిసిల్ల పట్టణంలో ప్రవేట్ ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. పేదవారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో గీత నగర్ విద్యానగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కట్ల సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ గాజుల బాలయ్య గారు, శ్రీ శివ సాయి బాబా దేవాలయం మాజీ అధ్యక్షులు మామిడాల కృష్ణ గారు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి గారు, మెడి కవర్ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది



మరియు ప్రజలు పాల్గొన్నారు...

# ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

## టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను త్వరితగతిన ప్రభుత్వం పరిష్కరించాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా టి పి టి ఎఫ్ జనరల్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు. ఉపాధ్యాయులకు రాజన్న సిరిసిల్ల జిల్లా లో జరిగిన సర్దుబాటు లో జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్దుబాటు చేయాల్సిన అధికారులు ఇష్టారీతిన చేసి ఇబ్బందులు పెడుతున్నారని వెంటనే అలాంటి సర్దుబాటు లో జరిగిన తప్పులను వెంటనే సరిదిద్దాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఉమ్మడి సర్వీసు నిబంధనల సమస్యను పరిష్కరించాలన్నారు పెండింగులో ఉన్న వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలి. నిర్ణీత గడువులో పిఆర్సి వెంటనే అమలు చేయాలి అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరిద్దరించాలి అన్నారు. జీవో 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు వారి స్థానికత ఆధారంగా జిల్లాలకు కేటాయించాలి డిమాండ్ చేశారు. నిలిపివేసిన 13 జిల్లాల స్పౌజ్ ఉపాధ్యాయులకు వెంటనే బదిలీ ఉత్తర్వులు ఇవ్వాలి జారీ చేయాలి. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు టీచర్ (ఉపాధ్యాయ నియోజకవర్గ) ఎం.ఎల్.సి. ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి.




# తెలంగాణా హైకోర్టు బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా ప్రమాణస్వీకారం

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 10, ప్రభాతవార్త**

చిన్ననాటి నుండి విద్యార్థిగా, ఆ తరువాత జీవితంలో అనేక కష్టాలు, అడ్డంకులను ఎదుర్కొని ఇప్పుడు తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా ప్రమాణస్వీకారం చేసిన గూడ రామ్ ప్రవీణ్ రెడ్డి పాఠశాల దశలో తీసుకున్న సంకల్పం ఇప్పుడు నెరవేర్చుకున్నారు. సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం, చీకోడ్ గ్రామానికి చెందిన గూడ విమలదుర్గారెడ్డి కుమారుడు. కీ.శే.దుర్గారెడ్డి బిజెపి నాయకులుగా ముస్తాబాద్ మండల ప్రజలందరికీ సూపరిచితుడు. ప్రయత్నం ఉంటే ఎన్ని అవరోధాలనైన అధిగమించవచ్చు అనే విషయాన్ని అందరికి రామ్ ప్రవీణ్ తన జీవిత ప్రయాణంతో స్పష్టంగా తెలియ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ పట్టభద్రుడ నైన తాను న్యాయశాస్త్రంలో రాణిం చడం, తెలంగాణా బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చెయ్యడం చాలా సంతోషంగా ఉందన్నారు.



ఈ విజయం సాధించడంలో నా కుటుంబ పాత్ర ఎంతో ప్రత్యేకమైందన్నారు. గ్రామీణ నేపథ్యం నుండి హైకోర్టు వరకు రావడం చాలా సవాళ్ళతో కూడు కున్న విషయమని , సంక ల్పం దానికి తగ్గ క్రమశిక్షణ ఉంటే ఎవరికైనా సాధ్య మేన న్నారు. న్యాయాన్ని గెలిపిం చడం కోసం తనవంతు పాత్రను నిక్కచ్చిగా పోసిస్తానని ఈ సందర్భంగా ఆయనన్నారు.

# ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదు

**- ముగ్గురు పిల్లలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.. - సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి**

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 10, ప్రభాతవార్త**

ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన బైరి అమర్ స్రవంతిల కుటుంబాన్ని కేకే పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భార్యాభర్తలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు. చనిపోయిన దంపతుల ముగ్గురు పిల్లలకు ప్రభుత్వం అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. ముగ్గురు పిల్లల్ని వదిలి వెళ్ళడం నిజంగా వారి మనసు ఎంత బాధింపబడి ఉంటుందో అర్థమవుతుందన్నారు. ముగ్గురు పిల్లల విద్యాపరంగా ఎంతవరకు చదువు కుంటే అంతవరకు ప్రభుత్వం చదివిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ నాయ కులు చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, ఆకునూరు బాలరాజు, వార్డు కౌన్సిలర్ దిద్ది మాధవి తదితరులు పాల్గొన్నారు.



## టియుఎఫ్ రాష్ట్ర కన్వీనర్ గా గుండేటి ఐలయ్య యాదవ్

**ఓదెల ప్రభాత వార్త.**

ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన గుండేటి ఐలయ్య యాదవ్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గా రెండోసారి ఏకగ్రీవంగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉత్తరాలు జారీ చేశారు తన నియమాకానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారులకి ఐలయ్య కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజుల్లో ఒక బలమైన ప్రజాసంఘంగా తీర్చిదిద్దుతామని ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమాన్ని ఆపమని తెలిపారు తనని ఎప్పుడు ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధులకు , ప్రెస్ మిత్రులకి , రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజా సంఘాల నాయ కులకు , మేధావులకి ఐలయ్య యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






## టిటిడి బోర్డు సభ్యుని కలిసిన కరీంనగర్ పార్లమెంట్ టీడీపీ నాయకులు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త :**



టిటిడి బోర్డు సభ్యుడు నర్సిరెడ్డిని కరీంనగర్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం హైదరాబాదులోని ఎన్టీఆర్ భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ దయాకర్ రావు పార్లమెంటు కమిటీ సభ్యుడు రాజిరెడ్డి, రణధీర్ పాల్గొన్నారు.

## నేత కార్మిక కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త :**



పట్టణంలోని నేత కార్మిక దంపతుల ఆత్మహత్య ప్రభుత్వ హత్య నేని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిలోని నేత కార్మిక దంపతులు బైరి అమర్ స్రవంతి మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ పట్టణంలో నేత కార్మికుల ఆత్మహత్యలకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున అంతిమ సంస్కారాల నిమిత్తం 20000 రూపాయల ఆర్థిక సహాయం బైరీ అమర్ గారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ , మాజీ కౌన్సిల్ సభ్యులు మ్యాన రవి , గండ్లపల్లి పూర్ణచందర్, గెంట్యాల శ్రీనివాస్ ,దార్ల సందీప్ కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ , బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ గారు, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య గారు, పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి దిడ్డి రాజుగారు, పద్మశాలి సంఘం పట్టణ ఉపాధ్యక్షులు గాజుల బాలయ్య గారు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతుల బంధువులు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ..

## కానరాని ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

**పాలకుర్తి ప్రభాతవార్త:**

పాలకుర్తి మండలం లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఎక్కడ కూడా కాన రాలేదు. ఎన్నికల సంఘం ఆదివారం సోమవారం రెండు రోజులపాటు దేశవ్యాప్తంగ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించింది. 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు తోపాటు ఓటరు నమోదులో గతంలో జరిగిన తప్పులను సవరించుకునే అవకాశాన్ని కూడా ఈ రెండు రోజులపాటు కల్పించింది. కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను కూడా ఆదేశించింది. జిల్లాలోని కొన్ని మండలాల్లో కొంతమంది తాసిల్దారులు శనివారం రోజున ఓటరు నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సామాజిక మాధ్యమాల తోపాటు పత్రికల ద్వారా పేర్కొన్నారు. కానీ పాలకుర్తి మండలంలో అలాంటి దాఖలాలు కనపడలేదు. రెండు రోజుల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం నాడు ఎక్కడ కూడా ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం జరగకపోవడం గమనార్హం.

# అంబేద్కర్ అభయహస్తం కాంగ్రెస్ విస్మరించింది

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** గత ప్రభుత్వం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకువచ్చిన దళితబంధు పథకం సక్రమంగా అమలు చేయలేకపోయిందని, 11మాసాల క్రితం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అంబేద్కర్ అభయ హస్తం తీసుకువస్తామని హామీలు గుప్పిచ్చి, నేడు దాని ఊసెత్తడం లేదని, కాంగ్రెస్ పార్టీ దానిని విస్మరించిందని, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతలు దళితుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డాఆరు. ఆదివారం హుజురాబాద్ హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో పైలెట్ ప్రాజెక్టుగా దళితబంధు పథకాన్ని తీసుకువచ్చి, గత ప్రభుత్వం అర్హులైన ఎస్సి కుటుంబాలకు చెందిన వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, 10లక్షల ఆర్థిక సహాయాన్ని హుజురాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నిక సందర్భంగా నామామాత్రం అందించి చేతులు దులుపుకున్నారన్నారు. నియోజకవర్గంలో పథకానికి అర్హులైన వేలాది మంది నేడు అదికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న వారిని పట్టించుకోకుండా నియోజకవర్గ వ్యాప్తంగా పథకాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు పథకం, దలిత ప్రజానీకానికి అందని ద్రాక్షగా మారిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధు స్థానంలో అంబేద్కర్ అభయహస్తాన్ని తీసుకువస్తామని హామీలు గుప్పించిందే తప్ప, ఆచరణలో చేసిందేమిలేదని, కాంగ్రెస్ పార్టీ దానిని విస్మరిచిందన్నారు. ఇటీవల కాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో అ పథకం ప్రస్తావనేలేదని, దళితబంధు పథకానికి కూడా నిధులు కేటాయించలేదన్నారు. దళితబంధు పథకానికి మంగళపాడటంతో అంబేద్కర్ అభయ హస్తాన్ని కాంగ్రెస్ సర్కార్ అటుకెక్కించిందని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో హుజురాబాద్ నుండి పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంబించిన దళితబంధు పథకం నేటికి, నియోజకవర గ్గంలోని అర్హులైన దళితులకు అందని పరిస్థితికి కారణం ఎవరు..? అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నాడు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా ఉన్న కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు పథకం ద్వారా, అర్హులైన వారిలో రెండో విడత మొత్తాన్ని ఆనాడు ఎందుకు ఇప్పించలేదని కృష్ణారెడ్డి ప్రశ్నించారు. ప్రస్తుతం హుజురాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న పాడి కౌశిక్‌రెడ్డి రాజకీయాల కోసం దళితబంధు పథకం అమలు చేయాలని ముసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి దళిత ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే, హుజురాబాద్ నుండి ప్రారంభమైన దళితబంధు పథకం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకవస్తుమన్న అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని హుజురాబాద్ నియోజకవర్గం నుండి ప్రారంభించి, అర్హులైన దళితులందరికి అందించాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు గంగిశెట్టి రాజ, జెల్ల సుధాకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా అధికారులు అందరూ నిమగ్నమైనందున,ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దుచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలు సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేసినట్లు,ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి ఎవరు రావద్దని కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు.

# ఓసిపి 3 స్టోర్స్‌ను తనిఖీ చేసిన డైరెక్టర్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఓసిపి 3 స్టోర్స్‌ను సంస్థ డైరెక్టర్ ఈఅండ్ఎం ఆపరేషన్స్ డి.సత్యనారాయణ ఆదివారం సందర్శించారు. స్టోర్స్‌లోని రిసీట్ సెక్షన్‌కు వెళ్లి అక్కడ ఉన్న మెటీరీయల్‌ను తనిఖీ చేశారు. అలాగే అన్ని సెక్షన్లు సందర్శించి మెటిరియల్ స్టాక్ పొజిషన్, విడి భాగాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్పత్తికి అనుకూలంగా విడిభాగాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారి వెంట డిజిఎం స్టోర్స్ డేవిడ్, డివై ఎస్ఇ సత్యనారాయణ, ఇతర ఉద్యోగులు ఉన్నారు.

# మిగిలిన సరుకు ఎక్కడో..?

**70 శాతమే అమ్ముడైన దీపావళి బాణాసంచా.. సరుకును ఇళ్ళకు తరలించిన దుకాణదారులు**

**పట్టించుకోని అధికారులు**



**సిరిసిల్ల ప్రభాతవార్త :** దీపాల కాంతుల్లో బాణసంచా, లక్ష్మి బాంబుల మోతలతో దీపావళి పండుగను జిల్లావాసులు ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు.ఎప్పటిలాగా ఈ ఏడాది కూడా అనుకున్న స్థాయిలో బాణాసంచా అమ్ముడు కాలేదు మిగిలిన సరుకు ఏమవుతుంది.? దీపావళికి వివిధ ప్రాంతాల్లోనే తాత్కాలిక దుకాణదారులు ఎంత సరుకు తీసుకువస్తున్నారు? ఎంత మిగులుతోంది.? మిగిలిన సరుకులు ఎక్కడ దాస్తున్నారు.? అనే దానిపై అధికారుల పూర్తిగా కరువైందన్న వ్యక్తమవుతున్నాయి. ఏటా మిగిలే సరుకును దుకాణదారులు తమ ఇళ్లలో నిలువ చేస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనివల్ల ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. అసలు దుకాణాల ఏర్పాటు చేయడం దగ్గరనుంచి పండుగ ముగిసిన తర్వాతి తతంగం దాకా అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. సిరిసిల్ల పట్టణంలోని స్థానిక బతుకమ్మ ఘాట్ పక్కన గల స్థలంలో సుమారు 47 దుకాణాలను ఏర్పాటు చేశారు.ఒక్కో దుకాణదారు దాదాపు రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు సరుకు తెచ్చినట్లు సమాచారం.ఏ దుకాణదారుడు ఎంత సరుకు తీసుకువచ్చిందె ఎవరికి తెలియదు. వాస్తవానికి దుకాణాలకు అనుమతులు ఇచ్చిన తర్వాత సరుకు తీసుకురావాలి కానీ దుకాణాదారులంతా సరుకులు ముందుగానే తీసుకువచ్చినా తర్వాత అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. బాణాసంచా అమ్మే సమయంలో వినియోగదారులకు బిల్లులకు ఇవ్వడం లేదు. తెల్ల కాగితం మీద లేదా బాణసంచా పట్టాల పైన రాసి ఇస్తున్నారు. బిల్లులు ఉంటే దుకాణదారులు ఎంత సరుకు తీసుకువచ్చారు?ఎంత అమ్మకాలు జరిపారు? ఎంత మిగిలింది? అనే దానిపై ఓ స్పష్టత ఉంటుంది అమ్మిన దానిపై ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. కానీ అలాంటి ఆధారాలేవీ ఉండడం లేదు. ఫైర్ అధికారుల నిఘా లోపమేనా..? దీపావళికి తాత్కాలిక దుకాణదారులు విక్రయించగా మిగిలిపోయిన సరుకును విక్రయిదారులు ఇండ్ల మధ్య నిలువ చేసుకొని పెళ్లిళ్ల, చావుల వంటి వాటికి ఎక్కువగా ధరలకు అమ్ముతుంటారన్న అభిప్రాయం వినిపిస్తోంది.అధికారులు నిఘా లేకపోవడంతోనే ఇలా జరుగుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రతి ఏటా సరుకు మిగులుతున్న ఆ సరుకు ఏమవుతుందన్న విషయంపై అధికారులు ఆరా తీసిన సంఘటనలు జిల్లాలో జరిగిన దాఖలాలు లేవు. దీంతోపాటు అనుమతులు ఇచ్చే సమయంలో రవాణా క్రయవిక్రయాల లాంటి విషయాల్లో అధికారులు పెద్దగా పట్టించుకున్న సందర్భాలు లేవన్న ఆరోపణలు గట్టిగానే వినిపించాయి. ఒక్కో లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి నుండి రూ.1200 రూపాయలు ఫైర్ అధికారులు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి.

# శవానికి చికిత్స చేశారని ఆరోపిస్తూ ఆందోళన

మొదటి పేజి తరువాయి..

వివరాల్లోకి వెళితే.. మృతుని బంధువుల కథనం ప్రకారం.. భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన జవ్వాజి జలంధర్ (28) అనే యువకుడు మెటుపల్లి మండలం సతక్కపల్లి గ్రామంలో బంధువుల ఇంట్లో ఉండగా శనివారం జ్వరం , ఫీట్స్ రావడంతో మెటుపల్లి పట్టణంలోని శ్రీ గణేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం అడ్మిట్ అయ్యాడు. సాయంత్రం వరకు యువకుడికి చికిత్స చేసిన డాక్టర్లు..యువకుడికి సీరియస్ గా ఉందని, నిజామాబాద్ లోని ఏదైనా ఆసుపత్రి కి తీసుకెళ్లమని సూచించడంతో.. సమయం లేకపోవడంతో మృతుడి బంధువులు మెటుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుక వెళ్లగా.. పరిశీలించిన డాక్టర్లు రెండు గంటల క్రితమే రోగి మరణించాడని చెప్పగా, ఆగ్రహించిన మృతుని బంధువులు శవంతో శ్రీ గణేష్ ఆసుపత్రి ముందు శనివారం రాత్రి ఆందోళన చేపట్టారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు శవానికి చికిత్స చేసారని ఆసుపత్రి పై దాడికి ప్రయత్నించగా.. మెటుపల్లి ఎస్ ఐ చిరంజీవి అక్కడకు చేరుకుని ఇరువర్గాల్ని సముదాయించడంతో, మృతుని బంధువులు ఆసుపత్రి ముందర శాంతియుత నిరసన చేపట్టారు. ఆదివారం మృతుని భార్య, బంధువులు కలసి మృతదేహాన్ని ఫ్రీజర్ లో పెట్టుకుని మరీ ఆసుపత్రి ముందు ధర్నా చేశారు. హాస్పిటల్ ముందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలిసులు బందోబస్తు ఏర్పాటు చేసారు.మృతుని కుటుంబానికి నష్టపరిహారం కోసం కొంతమంది మధ్యవర్తులు ప్రయత్నాలు చేసి ఆందోళన విరమింపచేశారు. కాగా ఇదే ఆసుపత్రికి ఫిబ్రవరి 2024 మహాశివరాత్రి నాడు ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు దమ్ము తో బాధపడుతూ చికిత్స నిమిత్తం వెళ్లగా, సెలైన్ పెట్టగా పరిస్థితి విషమించడంతో.. వైద్యులు సరైన చికిత్స అందించకపోగా, రోగికి ఆక్సిజన్ పెట్టి నిజామాబాద్ తీసుకెళ్లమని చెప్పగా, ఆ ఉపాద్యాయుడు మార్గ మద్య లో మృతి చెందాడు. ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా వైద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# నిరుపయోగంగా ప్రయాణ ప్రాంగణం

**- ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు**



**కొనరావుపేట, ప్రభాతవార్త:** కొనరావుపేట మండలం మరిమర్ల గ్రామంలో నిర్మించిన ప్రయాణ ప్రాంగణం నిరుపయోగంగా ఉంది. మరిమడ్ల గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం బస్సులను ఆపేందుకు ఇక్కడ ప్రయాణ ప్రాంగణం ఏర్పాటు చేశారు. అయితే ఈ ప్రయాణ ప్రాంగణం ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. దీంతో సిరిసిల్ల, సిరికొండ ప్రాంతాలకు వెళ్లే బస్సులను అమరవీరుల స్థూపం వద్దనే ఆపుతున్నారు. దీంతో ఎలాంటి సౌకర్యాలు లేని కారణంగా ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండా కాలంలో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. కనీసం నీడ కూడా లేకపోవడంతో దుకాణాల వద్ద, చెట్ల నీడలో బస్సుల కోసం వేచి ఉంటున్నారు. నిరుపయోగంగా ఉన్న ప్రయాణ ప్రాంగణాన్ని వెంటనే వినియోగంలోకి తీసుకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నేటి నుండి జోనల్ స్థాయి క్రీడ పోటీలు

**ముఖ్యఅతిథిగా రానున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**దేవంపల్లి గురుకుల ప్రిన్సిపాల్ జగన్నాథం**

**మానకొండూర్,ప్రభాతవార్త:** మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో సోమవారం నుండి పదవ జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు దేవంపల్లి కళాశాల ప్రిన్సిపాల్ జగన్నాథం ఆదివారం తెలిపారు. ప్రిన్సిపాల్ జగన్నాథం మాట్లాడుతూ.. జోనల్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథి రానున్నారని తెలిపారు. పాఠశాలలో నాలుగు రోజులపాటు క్రీడాలు జరగనున్నాయని, సిద్దిపేట, ఉమ్మడి కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 14 గురుకుల పాఠశాల నుండి 1200 మంది క్రీడాకారులు వివిధ పోటీలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇంచార్జ్ బాల సుందర్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ , జమ్మికుంట ప్రిన్సిపాల్ లచ్చయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు శివ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పేరు మీద రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోం

**దళితులను అడుగడుగునా మోసం చేసింది టిఆర్ఎస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్**



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** దళితుల పేరు మీద రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమని,దళితులను అడుగడుగునా మోసం చేసింది టిఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి శృతిమించి మాట్లాడితే సహించేది లేదని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గానీ, నాయకులకు గానీ లేదన్నారు. దళిత ముఖ్యమంత్రి నినాదంతో ఆనాడు గద్దెనెక్కిన కేసీఆర్, టిఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళితులను మోసం చేస్తూనే వచ్చారని ఆయన అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేసిన మాట వాస్తవం కాదా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దళిత బంధు పథకం తీసుకువచ్చింది టిఆర్ఎస్ పార్టీ అని ఆ పథకంలో మొదటి విడత రెండో విడత అన్న అంశమే లేదు అని ఒకేసారి దళితుల ఖాతాలో డబ్బులు జమ చేస్తానని ప్రగల్బాలు పలికిన టిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రెండో విడత దళిత బంధు కోసం ఉద్యమాలు చేయడం సిగ్గుచేటుగా ఉందని ఎద్దేవా చేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కమిషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం ప్రాజెక్టుకు దారిమళ్లించి ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ఉద్యమాలు చేస్తున్నారో చెప్పాలన్నారు. ఆనాడు ఎమ్మెల్సీగా ఉన్న పాడి కౌశిక్ రెడ్డి ఎందుకు రెండో విడత దళిత బంధు ఇప్పించలేదని ఈరోజు దళితుల గురించి మాట్లాడడానికి సిగ్గు లేదా అని ఆయన ప్రశ్నించారు. దళిత బందులో అక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యేలు, మంత్రులు కమిషన్లు తీసుకుంటున్నారని స్వయంగా ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న మాటలు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దళితులను టిఆర్ఎస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు లాగానే చూసిందని కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దళితుల మీద చిత్తశుద్ధి ఉందని దళితుల అభ్యున్నతికి, వారి ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు..కరీంనగర్ జిల్లా దళిత కాంగ్రెస్ పక్షాన తప్పకుండా బుద్ధి చెపుతామని ఆయన తెలియజేశారు. వచ్చే వారంలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత బంధు బాధితులతో కౌశిక్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని తెలిపారు.. . ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు వెన్నరాజ మల్లయ్య, జిల్లా కన్వీనర్లు జీడి రమేష్, హస్తపురం తిరుపతి, సానాది వెంకటేష్, మండల అధ్యక్షులు సాయిలు, అందమేకలశరాములు, మెరుగు సంపత్, దళిత కాంగ్రెస్ నాయకులు దండి రవీందర్ యనమల మంజుల, ములకల కవిత హస్త పురం తిరుమల, తంగేళ్ల కిరణ్, గాలి అనిల్, మంద మహేష్, రాజ్ కుమార్, లింగంపల్లి లక్ష్మణ్, అక్కపల్లి మల్లేశం, మహేందర్ ,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీది త్యాగాలు చేసిన చరిత్ర

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత మొదలైంది సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**



**ప్రభాతవార్త శంకరపట్నం:** సిపిఐ పార్టీ త్యాగాలు చేసిన చరిత్ర అని స్వతంత్రం కన్న ముందు తర్వాత చేసిన త్యాగాల ఫలితంగా 2025 డిసెంబర్ 26 నాటికి 100 ఏళ్ళు పార్టీ చేరుకున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి మరియు వెంకటస్వామి అన్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఏడాది పాటు సంస్థాగత నిర్మాణం సభ్యత్వం నమోదు సెమినార్లు, సధస్సులు, సైకిల్ ర్యాలీలు గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎగరవేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఉచిత బస్సు, గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతులకు సగం రుణమాఫీ చేసిందని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి, వృద్ధులు, వికలాంగులకు , వితంతువులకు పెంచుతామన్న పెన్షన్ పెంచకపోవడంతో ప్రజలలో ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైందని పేర్కొన్నారు. గత తొమ్మిదిన్నరా ఏళ్ల బిఆర్ఎస్ నిరంకుశ పాలనలో చూసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికి కూడా అధికారులపై పట్టు సాధించలేదని తెలిపారు. ఇంకా కొంతమంది అధికారులు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సైద్యంతికంగా కాంగ్రెస్ పార్టీకి స్నేహపూర్వక మద్దతు ఇచ్చామని ఆ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని , ఇంటి స్థలం లేకుంటే ఇంటి స్థలం కొనుగోలు చేసి నిర్మాణం చేపట్టాలని సూచించారు. టిఆర్ఎస్ పాలనలో వివిధ శాఖలలో చేసిన అప్పులను ప్రజలకు తెలిసేందుకు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య , తాడవేణి రవి , పిట్టల రామస్వామి, పిట్టల తిరుపతి, కోలని తిరుపతి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను సందర్శించిన తాహసిల్దార్



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్నారం, రాఘవపూర్, పచ్చు నూర్, లలితాపూర్ గ్రామాలలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని మానకొండూరు తాహ సిల్దార్ రాజేశ్వరి ఆదివారం సందర్శించారు. భారత ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ ఎన్నికల అధికారి, మానకొండూరు నియోజకవర్గం ఇఆర్వో అధికారుల ఆదేశాల మేరకు పలు గ్రామాలలో మండల తాహసిల్దార్ రాజేశ్వరి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓటరు నమోదు పై అవగాహన కల్పించాలని బిఎల్ఓల కు తాహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నయాబ్ తాసిల్దార్ లు సమ్మయ్య, రాకేష్, బి ఎల్ వో లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాలలు ఐక్యంగా పోరాటానికి సిద్ధంగా ఉండాలి

**చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**



**మానకొండూర్, ప్రభాతవార్త :** మాలలు ఐక్యంగా ఉండి పోరాటానికి సిద్ధంగా ఉండాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఎస్సీల ఐక్యత కోసం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపట్టిన పాదయాత్ర ఆదివారం కరీంనగర్ జిల్లా మానకొండూరుకు చేరింది. పాదయాత్రలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ.. కొందరు నాయకులు రాష్ట్రంలో మాలలు తక్కువగా ఉన్నారని మాట్లాడటం సరికాదన్నారు. రాష్ట్రంలో 30 లక్షలకు పైగా మాలలు ఉన్నారని ఆయన తెలిపారు. మాలల ఐక్యత చాటేందుకు ఇప్పటి వరకు నిర్వహించిన సభలన్నీ విజయవంతమయ్యా యి. నేడు నిజామాబాద్ లో కూడా మాలల ఐక్యత సభ పెద్ద ఎత్తున జరగబోతోందన్నారు. మాల కులస్తుల సమస్యల కోసం ఎక్కడ సభ జరిగినా పెద్ద ఎత్తున హాజరుకావాలి. మాలలపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టేందుకు పిల్లి సుధాకర్ చేపట్టిన యాత్ర విజయవంతం చేయాలని తెలిపారు. దళితుల్లో ఉపకులాలకు చెందిన వారు ఎక్కువగా ఉన్నారు వారందరికీ న్యాయం చేయాలి. ప్రైవేటు జాబ్లో రిజర్వేషన్లు కల్పించాలి. మాలలు జాతి కోసం, హక్కుల సాధనకు డా. బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తి తో అందరూ కలిసి ఉద్యమించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటస్వామి, మండల నాయకులు పాల్గొన్నారు.




## అచీవర్స్ విద్యార్థులు సైన్స్ మ్యూజియం సందర్శన



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ కోతి రాంపూర్ లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాల విద్యార్థులు హైదరాబాదులోని బిర్లా సైన్స్ మ్యూజియం, ప్లానిటోరియం ను సందర్శించడం జరిగిందనీ స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు.. విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పించారు.. అనంతరం విద్యార్థులు తెలంగాణ సెక్రటేరియట్ సందర్శించారు.. సెక్రటేరియట్ నుండి ఏ విధంగా పరిపాలన చేస్తారో గమనించారు. గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించిన సుధా కార్స్ మ్యూజియంను సందర్శించి వివిధ రకాల కార్ల మోడల్స్, అవి పనిచేసే విధానాన్ని తెలుసుకున్నారు. పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పించడానికి ఈ విజ్ఞాన యాత్రను నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్. పల్లవి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసుల పెండింగ్ సంఖ్యను తగ్గించాలి

**గొప్ప చరిత్ర గల జిల్లా కరీంనగర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే**



**కరీంనగర్, ప్రభాత వార్త:** కోర్టులో కేసుల పెండింగ్ సంఖ్యను తగ్గించాలని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక ఆరాధ్య అన్నారు. ఆదివారం కరీంనగర్ కోర్టు ఆవరణలో పోస్కో, ఫ్యామిలీ కోర్టు సహా 12 కోర్టులు ఉండే జిల్లా కోర్టు సముదాయాల భవన నిర్మాణానికి, సీతారాంపూర్ రోడ్డులో న్యాయాధికారుల నివాస గృహాల భవనాల నిర్మాణాలకు జస్టిస్ అలోక్ ఆరాదే, ఏడుగురు హైకోర్టు న్యాయమూర్తులతో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రధాన న్యాయమూర్తి సహా ఇతర న్యాయమూర్తులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి బి.ప్రతిమ స్వాగతం పలికారు. పోలీసులు ప్రధాన న్యాయమూర్తికి గౌరవ వందనం చేశారు. భవన నిర్మాణం స్థలంలో భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జస్టిస్ అలోక్ ఆరాదే మాట్లాడుతూ కరీంనగర్ కోర్టు భవనం 1956లో ప్రారంభించబడిందని తెలిపారు. హైకోర్టు భవనానికి ఉపయోగించబోయే స్టోన్ కరీంనగర్ జిల్లా నుండి రాబోతుందని తెలిపారు. కేసుల పెండింగ్ సంఖ్యను తగ్గించాలని అన్నారు. అందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించాలని సూచించారు. కరీంనగర్ కోర్ట్ భవనం 18 నెలల్లో అందుబాటులోకి రానుందని తెలిపారు. భవన నిర్మాణానికి కృషిచేసిన పూర్వపు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి నవీన్ రావుకు సన్మానం చేశారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ టి.వినోద్ కుమార్, జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి, జస్టిస్ ఎన్.వి శ్రవణ్ కుమార్, జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్, జస్టిస్ పుల్ల కార్తీక్, జస్టిస్ జె.శ్రీనివాసరావు, హైకోర్టు పూర్వపు జడ్జి పి.నవీన్ రావు, తెలంగాణ బార్ అసోసియేషన్ సభ్యులు లక్షన్ కుమార్, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్ పాల్గొన్నారు.



## శ్రీనివాస్‌రెడ్డి కవిత్వం శంకారావం సమాజాన్ని చైతన్యపరుస్తుంది

### -ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్

*మహబూబాబాద్,నవంబర్10,(ప్రభాతవార్త):*



మహబూబాబాద్ పట్టణానికి చెందిన రచయిత, కవి, సాహిత్య, సామాజిక విశ్లేషకులు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి రచించిన శంకారావం కవితా సంపుటి సమాజాన్ని చైతన్యపరిచే విధంగా ఉందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. ఆదివారం శ్రీనివాసరెడ్డి రచించిన శంకారావం పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీనివాసరెడ్డి కవిత్వాలు సమాజంలోని సమకాలిన సామాజిక పరిస్థితులను తులనాత్మక విశ్లేషణతో కూడుకొని ఉందన్నారు. శంకారావం కవిత్వం చెడుపై మంచి చేసే పోరాటానికి దిక్సూచి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిక్కి కృష్ణ, వైయస్ఆర్ శర్మ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, కొటూరి మానవతారాయి, ప్రిన్సిపల్ శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకటరెడ్డి, సోమేశ్వరాచారి, సంకెపల్లి కీర్తనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా రామ్మూర్తినాయక్

*మరిపెడ,నవంబర్10,(ప్రభాతవార్త):*



మరిపెడ మండలంలోని ఉల్లెపల్లి శివారు భూక్యతండాకు చెందిన భూక్య రామ్మూర్తినాయక్ మహబూబాబాద్ జిల్లా ఎల్‌హెచ్‌పిఎస్ వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్యనాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబునాయక్, గుగులోతు హరినాయక్, బోడ లక్ష్మణ్‌నాయక్, గుగులోతు వెంకట్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు చందులాల్‌నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బంజారా భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చేవిధంగా గల్లి నుండి ఢిల్లీ వరకు పోరాడుతామన్నారు. లంబాడజాతి అభివృద్ధి కొరకు ఎల్‌హెచ్‌పిఎస్ సంఘాన్ని గ్రామస్థాయిలో పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి

*బయ్యారం,నవంబర్10,(ప్రభాతవార్త):*

సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో గంగరబోయిన రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పార్టీ శతాబ్ది ఉత్సవాలను వాడవాడల, గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు పేద ప్రజల సమస్యలపై, మతోన్మాదులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించామన్నారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అంతటా పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, కళింగరెడ్డి, మందనపు రాజు, మేకరబోయిన శ్రీను, బిచ్చ వీరన్న, కాంతి, శ్రీను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర కులగణన, ఇంటింటి సర్వేలో కలెక్టర్ తనిఖీలు

*మహబూబాబాద్ టౌన్,నవంబర్10,(ప్రభాతవార్త):*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన, సమగ్ర ఇంటింటి సర్వే జరుతున్న తీరును ఆదివారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సందర్శించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కంకరబోర్డ్‌లో ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా వివరాలు సేకరించాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహశీల్దారు భగవాన్‌రెడ్డి, ఆర్.ఐ కృష్ణప్రసాద్ ఉన్నారు.

## టిజిపిఏ నూతన కమిటీ ఎన్నిక

### -చైర్మన్‌గా ఎడెల్లి వెంకటేష్

*మరిపెడ,నవంబర్10,(ప్రభాతవార్త):*



టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల, జూనియర్ కళాశాల నర్సింహులపేట, మరిపెడ పేరెంట్స్ అసోసియేషన్‌కమిటీ 2024-25 ఎన్నుకున్నట్లు తెలిపారు. చైర్మన్‌గా మరిపెడకు చెందిన ఎడెల్లి వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికకాగా వైస్‌చైర్మన్‌గా భాషిపంగు సైదులు, కార్యదర్శి భాషిపంగు రమాదేవి, కోశాధికారి భాషిపంగు మైబూబా, సహ కార్యదర్శిగా జిన్నా లావణ్య, గౌరవ సలహాదారులుగా ఇల్లబెల్లి ఆనంద్, ఎలకపెల్లి రాంబాబు, భాషిపంగు అంజమ్మ, బోల్ల రమేష్, మహేష్, శ్రీరాములును ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులందరు పాఠశాల అభివృద్ధి కోసం పిల్లల యొక్క మౌళిక సదుపాయాల కోసం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి పనిచేస్తామని, పాఠశాలకు ఎటువంటి సమస్య వచ్చిన ముందుండి అందరితో కలిసి పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విలేజ్ పోలీస్ ఆఫిసర్‌ల నియామకం

*కురవి,నవంబర్10,(ప్రభాతవార్త):*



మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు కురవి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు గ్రామ పోలీస్ ఆఫిసర్‌లను నియమించారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఎవరైనా అధికారులమంటూ వచ్చి బ్యాంకు వివరాలు, ఓటిపిలు అడిగితే చెప్పకూడదన్నారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

## నేడు మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే

*గార్ల, నవంబర్10 (ప్రభాతవార్త):*

మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలలో సొసైటిచైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా, మండలపార్టీ నాయకులు, మండల అధికారులతో కలిసి సోమవారం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రారంభించనున్నారని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు ఒక ప్రకటనలో పెర్కొన్నారు. మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలోని విద్యుత్‌సబ్‌స్టేషన్ ఉదయం 9గం.లకు పునఃప్రారంభించనున్నారు. గం.9:30లకు సత్యనారాయణపురం గ్రామంలో ధాన్యకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని, 10 గంటలకు ముల్కనూరు సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, గం.10:30లకు మండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయ ప్రహరిగోడ నిర్మాణానికి శంకుస్థాపన, 11గం.లకు కొత్తపోచారంలో అంతర్గత సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, 12గం.లకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ చేయనున్నారని పెర్కొన్నారు. అనంతరం స్థానిక వర్తకసంఘ భవన్‌లో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారని ఆయన పెర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, యూత్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, ప్రతిఒక్కరు విధిగా సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సమగ్ర ఇంటింటా సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### జెడ్పి సీఈవో పురుషోత్తం

*మరిపెడ,నవంబర్10,(ప్రభాతవార్త):*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే, కుల గణనను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని మహబూబాబాద్ జెడ్పిసీఈవో పురుషోత్తం అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని శ్రీరామవిలాస్ కాలనీలో 7వ వార్డులో జరుగుతున్న ఇంటింటా సర్వేను తహశీల్దారు దొడ్డారపు సైదులుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం నింపేటప్పుడు అన్ని ప్రశ్నలకు తప్పనిసరిగా సమాదానాలు వ్రాయాలన్నారు. సమగ్ర కుటుంబ వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు తెలియనివ్వరాదని స్పష్టం చేశారు. సర్వేలో ఏమైనా ఇబ్బందులుంటే సూపర్‌వైజర్‌లకు, ప్రత్యేక అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో అన్ని వివరాలు సేకరించి నమోదు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అక్రమాలకు తావివ్వొద్దని హెచ్చరించారు. వారి వెంట ఎన్యూమరేటర్ లింగాల మహేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## నేటి నుండి మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు నిలిపివేత

*మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్10,(ప్రభాతవార్త):*

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో నేటి నుండి పత్తికొనుగోళ్ల నిలిపివేస్తున్నట్లు ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్వహకులు తెలిపారు. సిసిఐ వారు ఎల్1, ఎల్2,ఎల్3 పేరుతో మిల్లులను, కఠిన నిబందనల పేరుతో రైతులను పత్తి ఖరీదులో ఇబ్బందులకు గురిచేస్తున్నందున ఈ నెల 11 నుండి నిలిపివేస్తూ మరల తెలిపే వరకు పత్తి అమ్మకానికి జిన్నింగ్ మిల్లులకు, మార్కెట్ యార్డుకు పత్తి తీసుకరాకూడదని తెలిపారు.

## నేటి ప్రజావాణి రద్దు

*మహబూబాబాద్,నవంబర్10,(ప్రభాతవార్త):*

జిల్లా కలెక్టరేట్‌లో నేడు నిర్వహించనున్న ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ, కుల సర్వే, సమగ్ర ఇంటింటి సర్వే సందర్భంగా ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజలు సిబ్బందికి సహకరించి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజావాణి రద్దు చేసినందున ధరఖాస్తులు అందించేందుకు ప్రజలు గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ మానుకోట పట్టణ అధ్యక్షునిగా రవినాయక్

*మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్10,(ప్రభాతవార్త):*



లంబాడ హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ పట్టణ అధ్యక్షునిగా మూడు రవినాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోతు చందులాల్‌నాయక్, వెంకట్‌నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్యనాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబునాయక్, గుగులోతు హరినాయక్, బోడ లక్ష్మణ్‌నాయక్, గుగులోతు వెంకట్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు చందులాల్‌నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో ఎల్‌హెచ్‌పిఎస్ సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేస్తానన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు రైతులుతాము పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని పెద్దపల్లి యమ్ మ్మెల్యే విజయ రమణారావు రైతులకు సూచించారు ఆదివారం మండలంలోని మడిపల్లి కాలనీ, అంకంపల్లి, మడిపల్లి, ఆషన్నపల్లి, గంగారం, పెద్దంపేట, లక్ష్మీపూర్, పందిళ్ళ, ఆరేపల్లి గ్రామాల్లో సింగిల్ విండో, ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, అధికారులతో కలిసి ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని తెలిపారు. రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఆయన తెలిపారు కొందరు ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మ వద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గజవేని సదయ్య, మున్నూర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, రావి సదానందం ,మాజీ సర్పంచులు శంకర్ గౌడ్, దేవేందర్ రావు, బంగారు రమేష్, కొత్తూరు మొండ య, రవి, గోవర్ధన్ , మెడి అశోక్, ,మాదాసి సతీష్, మంద వెంకన్న, ఆకుల చిరంజీవి, రహీమ్ , బద్రి, భాస్కర్, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న టీంను బలోపేతం చేయాలి

### -జిల్లా అధ్యక్షులు స్వామి

పెద్దపల్లి టౌన్ ప్రభాత వార్త..

తీన్మార్ మల్లన్న టీం కమిటీని స్వామి అన్నారు .జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మల్లన్న టీం బలోపేతంలో భాగంగా నియోజక వర్గస్థాయిలో కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. కాగా పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా చల్ల సాయిక్రిష్ణ పటేల్, ఉపాధ్యక్షులుగా ఉమ్మల రాజేందర్, రామగుండం నియోజకవర్గం గోదావరిఖని పట్టణ అధ్యక్షునిగా కందికట్ల రమేష్ బాబు, రామగుండం డివిజన్ అధ్యక్షులుగా ఈదునూరి ధర్మరాజు, మంథని నియోజకవర్గ తొలుచూరి రమేషును ఎన్నుకున్నారు. రాబోయే 20రోజుల్లోగా అన్ని కమిటీలు పూర్తి చేయనున్నారని స్వామి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసిపేట ఉదయ్, జిల్లా కమిటీ సభ్యుడు అడ్లూరి గంగారం, పెద్దపెల్లి మండల అధ్యక్షులు నాంపల్లి శివ, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పోలుదాసరి



రాజయ్య, రేకుంట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు. రాజయ్య, న్యాతరి రాజశేఖర్, భూపెల్లి ప్రసాద్, నర్లశీను, అభిగౌడ్, సిరాలపు రమేష్, ఇందారం

# ఎలిగేడులో ఇంటింటి సమగ్ర సర్వే

ప్రభాత వార్త:



ఎలిగేడు రాష్ట్రంలో బీసీ కులాల లెక్కలు తేలేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే ఆదివారం అన్ని గ్రామాల్లో 1132 ఇళ్లను సర్వే చేసినట్లు ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల సర్వేను ముప్పిరి తోటలో తాసిల్దార్ బషీరుద్దీన్ పరిశీలించి పలు సూచనలు చేశారు ప్రజలు సర్వేకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జయశ్రీ ఎనిమినేటర్లు పాల్గొన్నారు

# మెడిసిన్,ఇంజనీరింగ్ సీట్లు సాధించిన జూనియర్ కళాశాల విద్యార్థులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపెల్లి జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థిని, విద్యార్థులు వివిద కళాశాలలో మెడిసిన్,ఇంజనీరింగ్ సీట్లు సాధించగా వారిని ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వారి సతీమణి కాంత కుమారి అభినందించారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థిని,విద్యార్థులు కట్కూరి మహేందర్ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మల్‌లో ఎంబిబిఎస్ సీటు సాధించగా,నల్ల పల్లవి జెఎన్టీయు మంథని,కొడిపెల్లి సోని జెఎన్టీయు కళాశాల జగిత్యాల,మద్దెల మంథని,బుర్ర వనిత,సిఎంఆర్ హైదరాబాద్,పొలాస చైతన్య శ్రీహిందూ ఇంజనీరింగ్ కళాశాల,విద్యార్థులు హైదరాబాద్ కళాశాలలో సీట్లు సాదించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎనుగుల మల్లయ్య,అద్యాపకులు ఎం.బాలరాజు,ఎం.తిరుపతి,శ్రీలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



# పుట్టుకతోనే నుదుటిన బొట్టు

పాలకుర్తి ప్రభాతవార్త :



మండలంలోని బసంత నగర్ ఒరియా కాలనీ కి చెందిన లలిత్ సతనామి, లిప్సా సతనామి దంపతుల కు ఈనెల రెండవ తారీఖున పుట్టిన పాప నుదుటిన గుండ్రటి ఎర్రటి బొట్టుతో జన్మించడం ఆ కుటుంబంలో ఆశ్చర్యం సంతోషం వ్యక్తం అవుతుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన లలిత్ శతనామి లిప్సా సతనామి దంపతులు గత 40 ఏళ్ల నుంచి బసంత నగర్ లో ఉంటున్నారు. వీరి కుటుంబీకులు స్థానిక సిమెంట్ కంపెనీలో పనిచేస్తుంటారు. అయితే గతనెల రెండవ తారీఖున అమావాస్య రోజున లిప్సాకు పుట్టిన పాప నుదుటిన ఎర్రటి బొట్టుతో పుట్టడం వారు అదృష్టంగా భావిస్తున్నారు. అమావాస్య రోజు, దేవి నవరాత్రి ఉత్సవాలు కూడా ప్రారంభం కావడంతో సాక్షాత్తు అమ్మవారే తమ ఇంట జన్మ నిచ్చిందని వారి సంతోషానికి అవధులు లేవు. పాప పుట్టి నెలరోజులు గడుస్తున్న బొట్టు ఆనవాలు ఇంతవరకు చెక్కుచెదరకపోవడం ఆశ్చర్యం కలుగుతుంది. నుదుటిన బొట్టు ,అమావాస్య రోజు ,దేవి నవరాత్రి ఉత్సవాలు అన్ని కలిసి రావడంతో ఆ దంపతులు పాపకు ఇటీవలనే "పూజ "అనే పేరుతో నామకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మత వచ్చే పుట్టుమచ్చల గురించి వినటం చూడటం తెలుసు కానీ నుదుటిన బొట్టు పెట్టినట్టుగా ఎర్రటి బొట్టుతో పాప జన్మించడం ఒరియా కాలనీలో సందడిగా మారింది.

# జీవన విధానంతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు

### - డాక్టర్ శివశంకర్‌రావు

జనగామ టౌన్, నవంబరు 10 ప్రభాతవార్త :

మన రోజువారి జీవన విధానంతో మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చునని లయన్స్‌క్లబ్ జనగామ బి బాయ్స్ అధ్యక్షుడు, ఫిజియోథెరపీ వైద్యుడు డాక్టర్ డి.శివశంకర్‌రావు అన్నారు. ఆదివారం ఉదయం లయన్స్‌క్లబ్ బి బాయ్స్ ఆధ్వర్యంలో జనగామ దుర్గానగర్‌లోని బతుకమ్మ కుంట ప్రాంతంలోనిర్వహించిన ఉచిత మధుమేహ (షుగర్) నిర్ధారణ పరీక్షా శిబిరంలో పాల్గొని సేవలందించారు. ఉదయం వాకర్స్ అధికంగా పాలొనగన్న శిబిరంలో డా.శివశంకర్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడి, నియమం లేని ఆహారపు అలవాట్లు, మరెన్నో ఇతర కారణాల వల్ల మధుమేహం వ్యాధి వచ్చినా భయపడవలసిన పనిలేదని అన్నారు. ఐతే ఆహారం విషయంలో క్రమశిక్షణ, నడక, వ్యాయామం తదితర విషయాలలో క్రమంగా పాటించడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం సులభమేనని అంటూ అందరూ పాటించాలని సూచించారు. ఈ రోజు శిబిరంలో 120మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి సలహాలు ఇచ్చినట్లు క్లబ్ కార్యదర్శి ఎం.బాలకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కె.అనిల్, రీజియన్ కార్యదర్శి కన్నా శ్రీనివాస్, క్లబ్ సభ్యులు లగ్గిశెట్టి కిశోర్, వై.రాము, నాగరాజు, ఎం.వెంకటేశ్వర్లు, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# బొంకూరి మధు కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవారత్న పురస్కారం

గోదావరిఖని,ప్రభాత వార్త: ........



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధును....కరీంనగర్ (సుడా) శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ, చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ లు, శాలువాతో ఘనంగా సన్మానించారు, జనసేన పత్రిక వార్షికోత్సవం సందర్భంగా, వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని గుర్తించి ఆదివారం, కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో,సత్కరించారు, దళిత బహుజన అణ గారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఎన లేని, కృషి చేస్తున్న బొంకూరి మధుకు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రత్న పురస్కారం అందచేసి శాలువాతో సన్మానించి పురస్కారం సర్టిఫికెట్ అందజేశారు, ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు,

# లయన్స్ క్లబ్బుకు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రశంస పత్రం

సుల్తానాబాద్ ప్రభాతవార్త....



లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అప్రిషియేషన్ సర్టిఫికెట్ సుల్తానాబాద్ 11 క్లబ్ కు దక్కింది. మండల పరిధిలోని" ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్" మిషన్ 1.5 కార్యక్రమంలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా 15 లక్షల మంది లయన్స్ క్లబ్ సభ్యుల సభ్యత్వ నమోదు చేరుకోవడమే లక్ష్యంగా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులను చేర్పించి సభ్యత్వ నమోదుకు కృషి చేసినందుకుగాను అభినందనలు తెలియజేస్తూ.. ఖిలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అప్రిషియేషన్ఖి సర్టిఫికెట్లను క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా కోఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్ లకు ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.

# సదిశ మ్యాథ్స్ టాలెంట్ టెస్టులోపాల్గొన్న మూడు రాష్ట్రాల విద్యార్థులు

**- పాల్గొన్న 4198 మంది విద్యార్థులు**

**- 67 మంది విద్యార్థుల ఎంపిక**

**- రెండు సంవత్సరాల పాటు ఇంటర్మీడియట్‌లో ఉచిత విద్య**

**- సదిశ ఫౌండర్ ముచ్చర్ల గోవర్ధన్**

చొప్పదండి ప్రభాతవార్త:

గత కొద్ది సంవత్సరాల నుండి సదిశ ఫౌండేషన్ విద్యారంగంలో నిరపేద విద్యార్థులకు ఆర్థిక చేయూతను అందించడంతోపాటు వారికి కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్యను అందిస్తున్నారు. ఈ సేవలు ఈ సంవత్సరం నుండి మూడు రాష్ట్రాలకు విస్తరించినాయి. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రలోని ఆరు జిల్లాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సదిశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోటాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ మేరకు మూడు రాష్ట్రాల నుండి 4198 మంది విద్యార్థులు టాలెంట్ టెస్టు పరీక్షకు హాజరుకాగా వారిలో 67 మందిని ఇంటర్మీడియట్ లో ఉచిత విద్యను అందించడనికి ఎంపిక చేశారు. ఈ విద్య సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్టును నిర్వహించి ప్రతిభవంతులను ఎంపిక చేశారు.




4198 మంది టాలెంట్ టెస్టులో పాల్గొనగా నిర్వహకులు అనువజ్ఞులైన జడ్జీలను ఎంపిక చేసి వారితో ప్రతిభ కనబర్చిన 67 మందిని ఎంపిక చేశారు. ఈ 67 మంది ఎంపికైనవారికి ఇంటర్మీడియట్ లో రెండు సంవత్సరాల పాటు ఉచిత వసతి గృహ సదుపాయం విద్య సదుపాయం కల్పిస్తామని సదిశ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థపకులు ముచ్చర్ల గోవర్ధన్ తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను మరింత ప్రోత్సహించాలనే సంకల్పంతో సదిశ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి వారికి ఉచిత విద్యను గత ఏడు సంవత్సరాల నుండి అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికి తమ స్వచ్ఛంద సంస్థ నుండి 500 మందికి పైగా విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. కరీంనగర్‌లోని శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మెన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సదిశ స్వచ్ఛంద సంస్థ వాలింటర్‌లు గజ్జెల ప్రవీణ్, జావ నవీన్ రెడ్డి, మావురం లోహిత్, రాకేష్, అనిల్, రవి, తిరుపతి, సతీష్, మధు, మునిందర్, హారిక, రజిత, ఇన్‌స్ట్యూషన్ ఇంచార్జీ, తదితరులు పాల్గొన్నారు. చింతల రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబనికి అండగా..గామా ఫౌండషన్

గంగాధర మండలం.. ప్రభాతవార్త..

గామా ఫౌండేషన్ చొప్పదండి నియోజకవర్గ సెక్రటరీ పోతూరి సురేష్ ఉపాధ్యక్షులు గజ్జెల సతీష్ కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం



గంగాధర మండలం నారాయణ పూర్ గ్రామం లో ఆహారభద్రత లో భాగంగా గామా ఫౌండేషన్ వారు అందిస్తున్న నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమం లో భాగంగా గ్రామస్తులు పాల్గొని గామా ఫౌండేషన్ వాళ్ళు అందిస్తున్న నిత్యావసరసరుకులు పేద ప్రజల కి అంద్నిచడం ఆనందదాయకం అని ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది

# సమసమాజాన్ని స్థాపించడమే అమరవీరులకు అందింజే నిజమైన నివాళి

## సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నేతల పిలుపు

నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త



సమసమాజాన్ని స్థాపించడమే అమరవీరులకు అందించే నిజమైన నివాళి అని త్యాగధనుల విప్లవ స్ఫూర్తితో విప్లవోద్యమాన్ని బలోపేతం చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నేతలు పిలుపునిచ్చారు. సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ నవంబర్ 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన అమరవీరుల స్మారక స్థూపాల వద్ద ఎర్ర జెండాలు ఎగురవేసి సంస్మరణ సభను నిర్వహించి అమవీరులకు విప్లవ జోహార్లు అర్పించి వారి త్యాగాల స్మరించుకొని వారి ఆశయాల సాధన కోసం విప్లవ ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర పిలుపులో భాగంగా శనివారం రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు మహేశ్వరం గ్రామంలో మొదట ఊరేగింపు నిర్వహించి, స్థానిక నాయకులు సీనియర్ దార లింగన్న చేతుల మీదుగా ఎర్రజెండాను ఎగురవేసి అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిన్న చంద్రన్న, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జిల్లా ఇంచార్జి కామ్రేడ్ గడ్డం సదానందం, జిల్లా కార్యదర్శి చిర్రా సూరి, డివిజన్ కమిటీ సభ్యులు కత్తుల కొమురయ్య, బానోతు జవహర్లాల్, అలువాల నరేష్, గట్టుకుప్పల రవి, చొప్పరి పైడి, గణిపాక సుధాకర్, మనోహరస్వామి, రామోజీ భద్రాచారి ప్రభాకర్, రాజేందర్, మంగలి కొమురయ్య, మంగలి సదానందం, మోతే వీరారెడ్డి తదితర గ్రామ కమిటీ సభ్యులతో పాటు 40మంది ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని లక్నెపల్లి గ్రామానికి చెందిన గన్న లక్ష్మీ-నరేష్‌ల కూతురు సాన్విక నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్‌కి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాగృతిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. నాడు పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. కాగా నాటి ఉపాధ్యాయులు మిత్రులైనటువంటి దివంగత తాళ్లపెల్లి కృష్ణ, విజేందర్‌గౌడ్, బాలకృష్ణఫర్, వీరేందర్‌ల ఆత్మశాంతికోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, హరిప్రసాద్, సత్యకుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, బిక్షపతి, సాంబయ్య, సంతోష్, నర్సయ్య, శౌరిఅసంతీన, సంగీత, విజయ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

నర్సంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని రాములునాయక్‌తండాలో ఒక వ్యక్తి అనుమానస్పదంగా మృతిచెందాడు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నారావుపేట మండలానికి చెందిన వైనాల కొమురయ్య(57) అనే వ్యక్తి ఆదివారం ఉదయం రాములునాయక్‌తండాలో తెలిసిన వారి ఇంటికి వెళ్లారు. అక్కడ అనుమానస్పదంగా మృతిచెందాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

## -సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

దుగ్గొండి, నవంబర్ 10, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ కనుకుంట్ల జ్యోతి రమేష్ 25000, బీరబోయిన రజిత సుమన్, 18వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు నిరుపేదలకు ఎంతో మనోధైర్యం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బూర్గు రవీందర్‌గౌడ్, నాయకులు, కొలిపాక బుచ్చయ్య, కామిశెట్టి రమేష్, కొమ్మ లక్ష్మయ్య, ఏరుకొండ కొమురయ్య, జన్ను రవి, అడుప బుచ్చయ్య, ఎలబోయిన సాంబరావు తదితరులు పాల్గొన్నారు.

# మహ పాదయాత్రకు తరలిన మాలలు

చొప్పదండి ప్రభాతవార్త:



ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చెపట్టిన మహ పాదయాత్రకు చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాల నుండి మాలలు అధిక సంఖ్యలో కరీంనగర్‌కు తరలివెళ్లారు. మండలం నుండి సుమారు 500 మందికి పైగా మాలలు స్వచ్ఛందంగా పాదయాత్రలో భాగస్వాముల య్యేందుకు తరలివెళ్లి సంఘీబావం తెలిపారు. ఈ మేరకు మండల పరిదిలోని ఆర్నకొండ, గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్యపల్లి, రుక్మాపూర్, చాకుంట, వెదురుగట్ట, రెవెల్లి, చొప్పదండి తదితర గ్రామాల నుండితరలివెళ్లారు. గుమ్లాపూర్‌గ్రామంలోని మహిళలు పాదయాత్రలో కోలాటం వేసిప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కనమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో మాలలు తరలివెళ్లారు.

# వయో వృద్దులకు కంటి పరీక్షలు

చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలో వయోవృద్దులకు ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక వయోవృద్దుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిబిరంలో శరత్ మ్యాక్సి విజన్ సూపర్ స్పెషాలిటి వైద్యుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం కొనసాగించారు. వృద్దులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి శుక్లాల కోసం అవసరమైన వారిని నమోదు చేసుకున్నారు. అనంతరం వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ గురుకులం కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి, సంఘం అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, వరంగంటి మల్లయ్య, కంది నారాయణరెడ్డి, గట్ల కృష్ణయ్య, నర్సింహచారి, అడుప సత్తయ్య, సిద్ద కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోవద్దు

**- మత్తు పదార్థాలకు దూరంగా ఉండి యువత సన్మార్గంలో నడవాలి**
**- చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు**
**- వట్టిమల్లలో పోలీస్-మీకోసం**

కొనరావుపేట, ప్రభాతవార్త.

అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోవద్దని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు సూచించారు. కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో పోలీస్–మీకోసం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆన్‌లైన్ మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో రోజు రోజుకు సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయని, తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలంటూ మోసపూరిత ప్రచారాలతో బురిడీ కొట్టిస్తున్నారని, ఇటువంటి ప్రచారాల పట్ల అప్రమ త్తంగా, జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని సూచించారు. కొన్ని గంటల్లో, ఒక రోజులోనే, వారం రోజుల్లోనే రెట్టింపు నగదు ఇస్తామంటూ ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ ఎవరవేస్తూ సైబర్ మోసగాళ్లు కుచ్చుటోపీ పెడుతున్నారని తెలిపారు. సైబర్ మోసాల పట్ల అవగాహన పెంచుకుంటే అప్రమత్తంగా ఉండవచ్చని తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం చిత్తవుతుందని అన్నారు. కేవలం అతనిపైనే కాకుండా దీని ప్రభావం కుటుంబ సభ్యులపైన



కూడా ఉంటుందని తెలిపారు. యువత సన్మార్గంలో పయనించి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవించి, అమ్మిన, సరఫరా చేసిన కఠిన చర్యలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులున్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం (మహాసభ) జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యాలయం ను ఆదివారం జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం తో కలిసి సిరిసిల్ల సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ ప్రారంభించారు. వేములవాడ లోని మెయిన్ రోడ్ లో కేదారేశ్వర టెంపుల్ దగ్గర ఉన్న జిల్లా మహాసభ కార్యాలయం ను ముందుగా జ్యోతి ప్రజల్వన చేసి రిబ్బన్ కట్ చేసి ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం మాట్లాడుతూ... ఈనెల 24వ తేది ఆదివారం ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి శ్రీనివాస్ ను, జిల్లా కోశాధికారిగా చీకోటి నాగరాజు ను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కోటగిరి మనోహర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు చీకోటి శ్రీహరి, మాజీ మండల అధ్యక్షులు చీకోటి నరహరి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, ఎస్ఆర్ఆర్‌కె నిత్యన్న సత్రం రినోవేషన్ కమిటి చైర్మన్ నగుబోతు రవీందర్, కోశాధికారి కటుకం కిషన్, జిల్లా రైస్‌మిల్లర్ ల సంఘం అధ్యక్షులు పబ్బ నాగరాజు, సిరిసిల్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కటుకం సత్తయ్య తో పాటు వేములవాడ, సిరిసిల్ల, బోయినిపల్లి, రుద్రంగి, ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట మండలాల నుండి పుర ప్రముఖులు, వైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మీద దాడి చేయడమంటే... దళితుల మీద దాడి చేయడమే

వీణవంక, ప్రభాత వార్త:

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసులు దాడి చేయడం అంటే దళితుల పై దాడి చేయడమేనని దళిత బంధు సాధన కమిటి అధ్యక్షులు కొలుగూరి సురేష్ అన్నారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవరణలో దళిత బంధు సాధన కమిటి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా సాధన కమిటి అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ.... గత ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ గా హుజురాబాద్ లో దళిత బంధు అమలు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా 5వేల మందికి దళిత బంధు రెండవ విడత రావాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని కొనసాగించకుండా విస్మరిస్తూ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఎంతో మంది అధికారులకు, నాయ కులకు వినతి పత్రాలు ఇచ్చిన శాంతియుతంగా ఎన్నో కార్యక్రమాలు చేసిన పట్టించుకోకుండా అక్రమంగా అరెస్టు కేసులు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ ప్రెస్‌మీట్ పెట్టడం కాదని, దళిత బంధు పై మంత్రితో ప్రకటన చేయించాలని అన్నారు. మరికొంత మంది ఎమ్మెల్యే పాడిని రాజీనామా చేయడమనేది విడ్డూరంగా ఉందన్నారు. దళితులకు ఎవరైతే మద్ధతుగా ఉంటారో వారికే



మా అండదండలుంటాయన్నారు. ప్రాణాలు తెగించి మన కోసం కొట్లాడిన ఎమ్మెల్యేకు మద్ధతు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భాను చందర్, క్రాంతి, సురేష్, కృష్ణ చైతన్య, మధు, రాజేంద్ర ప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వరిధాన్యానికి స్థలాల కొరత

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా చుట్టుప్రక్కల గ్రామాల్లో దాదాపు వరికోతలు పూర్తి కావస్తున్నాయి.అయితే వరిధాన్యం ఆరబెట్టుకోవడానికి సరైన స్థలాలు లేకరైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీంతో స్థలాలను లీజుకు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.జిల్లా వ్యాప్తంగా 424 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ వరిదాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసే వరకు సరిపడా స్థలాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా దీనిపై అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.

## కొత్తపేటలో మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపనకు మాజీ మంత్రికి ఆహ్వానం

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పద్మశాలి ఆరాధ్య దైవం శ్రీశివభక్త మార్కండేయ దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆయన నివాసంలో పద్మశాలి సంఘం నేతలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో కొత్తపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు గాజుల వెంకటేషం, ప్రధాన కార్యదర్శి దాసరి భీమయ్య,గాజుల నర్సయ్య,గాజుల జ సంతోష్,యువత అధికారులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## రంగవల్లి వర్ధంతి వేడుకలు విజయవంతం చేయాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఈ నెల 11న నిర్వహించనున్న రంగవల్లి వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. కొనరావుపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగవల్లి 25వ వర్ధంతి వేడుకల, గ్రంథాలయ ప్రారంభోత్సవ కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వేములవాడ నంది కమాన్ వద్ద ఈ నెల 11న రంగవల్లి 25వ వర్ధంతి వేడుకలు, గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు పలువురు విద్యావేత్తలు, న్యాయవాదులు, ఇతర ప్రముఖుల హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహాచారి, మాజీ సర్పంచ్ చందనగిరి గోపాల్, జిల్లా నాయకులు మందాల శ్రీనివాస్, గొట్టే శంకర్, బొమ్మ విశ్వేశం, బెండ హనుమాన్లు తదితరులున్నారు.

## ఆర్య వైశ్యులకై యశోద హస్పటల్ వారి మెగా హెల్త్ క్యాంపు

**- సిద్ధంశెట్టి వేణు**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఎస్ఆర్‌కెకె ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం వేములవాడ ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మం డపంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నిర్వహించారు. వేములవాడలో అత్యాధునిక పరికరాలతో పరీక్షలు చేయడం జరిగింది. అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమం డా. చీకోటి సంతోష్ కుమార్, మాతృ శ్రీ హస్పటల్ డా. కె. మనోహర్, వెంకటేశ్వర హస్పటల్, వేములవాడ పర్యవేక్షణలో నిర్వహించారు. కాగా డా. కె. మనోహర్, డా. చీకోటి సంతోష్ కుమార్ లు రిబ్బన్ కట్ చేసి హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు. యశోద హస్పటల్ హైదరాబాద్ వారు అత్యాధునిక పరికరాలతో నిష్ణాతులైన డాక్టర్ చే పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది కి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అవసరం ఉన్నవారికి ఈసీజి, 2డి ఎకో టెస్టులు చేయడం జరిగింది. ముఖ్య అతిధులుగా సిద్ధంశెట్టి వేణు, అధ్యక్షులు వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం కొత్తపల్లి శ్రీనివాస్, సత్రం ప్రధాన కార్యదర్శి కటకం కిషన్, సత్రం కోశాధికారి కటకం జనార్ధన్, సత్రం సేవా కార్యక్రమాల కమిటి చైర్మన్ బుస్స దశరథం, అధ్యక్షులు, జిల్లా ఆర్యవైశ్య మహసభ రాజన్న సిరిసిల్లలు పాల్గొన్నారు.

### సిపిఎం మహాసభను విజయవంతం చేయాలి

*చెన్నారావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త*

చెన్నారావుపేట మండల కేంద్రంలో ఈ నెల 17న జరుపతలపెట్టిన సిపిఎం ఏరియా ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని మండల కార్యదర్శి నమిండ్ల స్వామి అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేటలో ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండలాల మహాసభలు తొలిసారిగా నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. హామీలను విస్మరించిన పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు.

# విద్య పేరిట సొమ్ము చేకుంటున్న ప్రైవేట్ బడి

**-పట్టించుకోని సింగరేణి**

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి కంపెని సౌజన్యంతో ఆర్ జి త్రీ ఏరియాలోనీ సెంటనరీ కాలనీలో భవన నిర్మాణంతో సహా 21 గదులు ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థ యజమాన్యానికి లీజుకు ఇచ్చింది. సింగరేణి కార్మికుల పిల్లల తల్లిదండ్రుల దగ్గర మరియు సింగరేణి ప్రభావిత గ్రామాల పిల్లల తల్లిదండ్రుల దగ్గర తక్కువ ఫీజులు తీసుకోవాలని మరియు విద్యా హక్కు చట్ట ప్రకారం శీది,శీగి,శీది లకు ఫీజులో రాయితీలు ఇస్తూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని 20 సంవత్సరాల క్రితం ఈ యొక్క నిబంధనలతో సింగరేణి యాజమాన్యం ప్రైవేటు సంస్థ అయినా సెంటినరీ కాలనీలో ఉన్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థకు లీజుకు ఇవ్వబడినది. కానీ ప్రైవేటు విద్యాసంస్థ కేవలం విద్య వ్యాపార ధోరణితో అత్యధిక ఫీజులు సింగరేణి కార్మికుల పిల్లల దగ్గర వసూలు చేస్తున్నా కూడా సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదని రామగిరి మండల బిజెపి నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు యాజమాన్యం నాణ్యమైన విద్యను అందించడం లేదని, పిల్లల నైపుణ్యం కోసం ఆటల పోటీలు, క్రీడలు నిర్వహించడం లేదని, మహిళా విద్యార్థులకు బాత్రూలు కూడా సరిపడా లేవన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడ లేదు, ఈ పాఠశాల పశువులకు, పందులకు అడ్డాగా మారిందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థ యాజమాన్యం ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచి తీసుకుంటున్నా ప్రభుత్వ విద్యా అధికారులు, సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా సింగరేణి అధికారులు కార్మికుల పిల్లల బంగారు భవిష్యత్తు గురించి ఆలోచన చేసి ఈ యొక్క స్కూల్ ను ప్రైవేటు విద్యాసంస్థల నుంచి సింగరేణి కంపెనీ తీసుకొని స్వయంగా వాళ్లే దితీశీని సిలబస్ ఏర్పాటు చేయాలని మొలుమూరి శ్రీనివాస్ బిజెపి పక్షాన డిమాండ్ చేశారు. వెంటనే ఫీజుల నియంత్రణ కూడా చేయాలని లేని పక్షంలో సింగరేణి ఆర్ జి త్రీ జి ఎం ఆఫీసును కార్మికుల పిల్లల కుటుంబాల తో కలిసి ముట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్, నాగరాజు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఓసిపి2 గనిని సందర్శించిన డైరెక్టర్ ఇ అండ్ ఎం,ఆపరేషన్స్

రామగిరి ప్రభాతవార్త :



రామగుండం త్రి ఏరియా లోని ఓసిపి టూ ఉపరితల గనిని ఆదివారం డైరెక్టర్ ఇఅండ్ఎం మరియు ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు ఆదివారం సందర్శించారు. వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. యంత్రాల వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రత చర్యలు, ప్రణాళికల వివరాలను రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు డైరెక్టర్ కి వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఓ.బి(మట్టి వెలికితీత) రోజువారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, యంత్రాలను పూర్తి స్థాయి లో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. వారితో పాటు ఏరియా ఇంజినీర్ వై.విజయశేఖర బాబు, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, అడిషనల్ మేనేజర్ కోల శ్రీనివాస్, సర్వే అధికారులు తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

# ఎట్టకేలకు యజమానుల చెంతకు చేరిన పెంపుడు కుక్క

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్‌కు చెందిన నారాయణ కుటుంబ సభ్యులు ప్రేమతో గత నాలుగు సంవత్సరాల నుండి పెంచుకుంటున్న పెంపుడు కుక్కపిల్లను గుర్తుతెలియని అగంతకులు ఈనెల 2వ ఎత్తుకెళ్లిన పెంపుడు కుక్కను ఆదివారం ఎత్తుకెళ్లిన వారే తిరిగి వారికి అప్పగించారు. వారం రోజుల నుండి కనబడకుండా పోయిన పెంపుడు కుక్క తిరిగి వారి చెంతకు చేరటంతో పెంపుడు కుక్క యజమానుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈనెల 2వ తేదీన ఇంటి ముందు గేటు తెరిచి ఉంచటంతో పెంపు కుక్కపిల్ల (హచ్ జాతికి చెందినది) గేటు దాటి రోడ్డుపైకి రావటంతో అక్కడే ముగ్గురు వ్యక్తులు వారిలో ఒక యువతి కూడ ఉంది. వెంటనే ఆ కుక్క పిల్లనను తన చున్నీలో దాచుకుని మోటర్‌సైకిల్‌పైన ఎత్తుకెళ్లారు. కాగా కొద్ది సేపటి తరువాత నారాయణ కుటుంబ సభ్యులు తమ కుక్క పిల్ల కనిపించటం లేదని ఎంతవెతికినా లాభం లేకుండా పోయింది. కాగా లద్నాపూర్ సమీపంలోని సిసి కెమెరాలో కుక్కపిల్లను మోటర్ సైకిల్‌పై ఎత్తుకెలుతున్న దృశ్యాలు రికార్డు అయ్యాయి. గత వారం రోజుల నుండి తమ పెంపుడు కుక్క కోసం వెతుకుతున్న నారాయణ కుటుంబ సభ్యులకు కుక్క పిల్లను తీసుకెళ్లిన వారే తిరిగి తీసుకవచ్చి అప్పగించారు. దీనితో వారి



ఆనందానికి అవధులు లేకుండా పోయారు. ఈనెల 5వ తేదీన పెంపుడు కుక్కను ఎత్తుకెళ్లిన అగంతకులు అనే శీర్షికతో ' వార్త ' దినపత్రికలో వార్త కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే.

## పోగొట్టుకున్న మొబైల్‌ను తిరిగి బాధితునికి అప్పగింత


రామగిరి ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి, రామగిరి పోలీస్ స్టేషన్లో జూలపల్లి గ్రామానికి చెందిన మాదసి సాగర్ అను అతని వన్ ప్లేస్ నార్డ్ 2 ఫోన్ దాదాపు సంవత్సరం క్రితం పోయిం దని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. వారి యొక్క మొబైల్ ఫోన్ ను ,సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే దానిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని రామగిరి ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. అట్టి గుర్తించిన మొబైల్ ను బాధితుడిని పిలిచి పోలీస్ స్టేషన్లో అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా సెల్ ఫోన్ ను పోగొట్టుకున్న ఎడల వెంటనే అట్టి వివరాలను సిఐఆర్ పోర్టల్ లో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు, అనుమానిత వస్తువులు,ఇతర విలువైన సామాన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్లో అప్పగించాలని,వాటిని తమ వద్దే ఉంచుకున్నట్లయితే నేరం అని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న శ్రీనుబాబు

మంథని - ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదివారం నియోజకవర్గంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. నియోజకవర్గంలోని కమాన్‌పూర్, మంథని, కాటారం, పెద్దపల్లి తదితర ప్రాంతాల్లోని వివాహవేడుకల్లో పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

రఘునాథపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగి ఉన్నతస్థానంలో ఉండాలని రాష్ట్ర ఆర్యవైశ్య కౌన్సిల్ సభ్యులు పోకల శివకుమార్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఆర్యవైశ్య జోనల్ చైర్మన్ తుమ్మలపల్లి సోమేశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో కోరెల ఉపేందర్, శ్యామ్‌శెట్టి శంకరయ్య, ఒరుగంటి శంకర్, లింగం దుద్దిల్ల రాజేందర్, వల్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

చందుర్తి, నవంబర్ 10 ప్రభాతవార్త :



ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చందుర్తి మండలం మల్యాల గ్రామంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గొంటి ప్రశాంత్ (29) అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో శనివారం పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రశాంత్ గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామానికి చెందిన పూజ అనే యువతి తో రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది, ఆర్థిక ఇబ్బందులతో ప్రశాంత్ ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు, ఈ సంఘటనపై చందుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రేగాను కలిసిన బీఆర్ఎస్ నూతన కన్వీనర్‌లు, కో.కన్వీనర్‌లు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఆదివారం భద్రాచలం పర్యటనకు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును నూతనంగా బీఆర్ఎస్ పార్టీ మండలాల కన్వీనర్‌లు,కో.కన్వీనర్‌లుగా ఎన్నికైనా భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల కన్వీనర్‌లు,కో.కన్వీనర్‌లు ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణ చందర్ రావు,కణితి రాముడు,ఎం.డి.జానీ పాషా, దొడ్డి తాతారావు, ఐనవోలు పవన్ కుమార్.వాజేడు,వెంకటాపురం మండలాల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణారెడ్డి, గంప రాంబాబులు మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించారు. రేగా వెంట నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ ఉన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో అమలుచేసిన హామీలను శ్వేత పత్రం విడుదల చేయాలి

## -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని,తమ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులు విమర్శించే ముందు వారి హాయంలో హామీలు ఇచ్చి నెరవేర్చిన పథకాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ డిమాండ్ చేశారు.ధర్మపురి నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిపి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,తన తండ్రి విద్యాసాగర్‌రావులు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని వారి మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని విమర్శించారు. 2014 ఎన్నిక లకు ముందు కెసిఆర్ తమ మ్యాని ఫెస్టోలో ఇచ్చిన హామీలను 2018 వరకు ఎన్ని అమలు చేశారని,అలాగే రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమయంలో ప్రకటించిన హామీలను ఏ మేరకు నెరవేర్చాలో ముందుగా శ్వేతపత్రం విడుదల చేసిన తర్వాత విమర్శలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని,అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు.టిఆర్ఎస్ నాయకులు పాదయాత్ర చేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని, అధికారంలో ఉన్నప్పుడు రైతులకు,సామాన్య ప్రజలకు ఏం లబ్దికూర్చారో వివరించిన తర్వాత పాదయాత్ర చేపట్టాలని విమర్శించారు.తమ ఉనికి కోసమే బిఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయ కులు సంగనబట్ల దినేష్,వేముల రాజేష్, చిలు ముల లక్ష్మణ్,జక్కు రవీందర్,చీపిరిశెట్టి రాజేష్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

---

# ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం ధరూర్ ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ ఆకస్మిక తనిఖీ చేశారు.కేంద్రంలో వచ్చిన ధాన్యం కుప్పలు తేమ శాతం రిజిస్టర్‌లో నమోదు ప్రక్రియ దాన్యం క్లీనింగ్ నాణ్యత ప్రమాణాలు తూకం మిల్లుల అల్లోట్మెంట్ లారీ లోడింగ్ టాబ్ డేటా ఎంట్రీ తదితర అంశాలను పరిశీలించి రైతులతో దాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి మాట్లాడారు.ఈ సందర్బంగా రఘువరన్ మాట్లాడుతూ జిల్లాలో ఐకెపి గ్రామ మహిళా సంఘాల ద్వారా 136 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తేమ వచ్చి కేంద్రాల్లో తూకం ప్రక్రియ మొదలుపెట్టడం జరిగిందని ఇప్పటి వరకు 25000ల క్వింటాళ్ల దాన్యం ఆయా కేంద్రాల్లో సేకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ పర్యవేక్షణలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా దాన్యం సేకరణ చేయడం జరుగుతుందని కాబట్టి రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో



ధాన్యం అమ్మాలని తద్వారా గిట్టుబాటు ధర పొందాలని అన్నారు.వెంట ఎపియం వి.గంగాధర్,కేంద్రం నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

# శ్రీ వివేకానంద పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామగిరి ప్రభాతవార్త



రెండు దశాబ్దాల క్రితం రొంపికుంట శ్రీవివేకానంద హైస్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 2003-2004 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులంతా గ్రామంలోని పాఠశాలలో కలుసుకోని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని ఆలింగనం చేసుకున్నారు.ఆనాటి మధుర స్మృతులను మళ్లీ గుర్తు చేసుకుని ఆనందపడ్డారు.స్నేహితులు తమ కష్ట సుఖాలను పంచుకున్నారు. ఆటపాటలతో రోజంతా సంతోషంగా గడిపారు. చిన్నప్పుడు ఆ విద్య నేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఉపాధ్యాయులు రాజయ్య,అన్వర్ పాషాలకు పదివేల చొప్పున అందజేసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అలాగే తమ తోటి మిత్రుడు రాజశేఖర్ ఇటీవల మృతి చెందగా అతని పిల్లలకు పదివేల ఆర్థిక సాయం అందజేసి ఉదారతను చాటుకున్నారు..

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.చిల్వాకోడూర్ గ్రామం ఉన్నత పాఠశాలలో చదివిన 2003-04 బ్యాచ్ విద్యార్థులు 20 ఏళ్లు పూర్తికావడంతో ఆత్మీయ సమ్మేళనాన్ని వారికి చదువు చెప్పిన గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు.వ్యాపార,వృత్తి రీత్యా,తదితర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.వారంతా ఒకరినొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు.అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భీంరాజ్‌పల్లి బొమ్మెన నరేంధర్,గజేందర్,లక్ష్మిపూర్ నుండి మట్నీ రమేష్,హారిక,దట్నూర్ స్వామి,శ్రీకాంత్,చందోళి నాగరాజ్, చిల్వాకోడూర్ నుండి దీటి మహేష్,విట్టల లక్ష్మణ్,ఆత్మకూర్ నుండి బంగూడపు రవి,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జ్యోతిదేవి మరణం మహిళా లోకానికి తీరని లోటు

## టిబిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతిదేవి మరణం మహిళా లోకానికి,బిసి,ఎస్సీ,ఎస్టీ ,మైనార్టీ వర్గాలకు తీరని లోటని టీబిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.ఆదివారం మెట్‌పల్లిలో ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి హరిఅశోక్‌కుమార్ వారి సంఘ ప్రతినిధులు నివాళులర్పించారు.14 నెలలు ఎమ్మెల్యే పదవిలో ఉండి మెట్‌పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను నిర్వహించి ప్రజా ఎమ్మెల్యేగా పేరొందారని హరిఅశోక్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొండా లక్ష్మణ్,కార్యదర్శి ములస్తం,శివ ప్రసాద్,రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సింగం భాస్కర్,వెల్మల ప్రకాష్‌రావు,పుప్పాల కిషోర్‌కుమార్, పుప్పాల నర్సింగారావు,కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,సింగం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2 పరీక్ష

రామగిరి ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2 పరీక్ష ఆదివారం మంథని జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశా లలో ప్రశాంతంగా ముగి సింది. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 150 మంది అభ్యర్థులకు గాను 147 మంది హాజరుకాగా ముగ్గు గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించిన అనంతరమే పరీక్షా కేంద్రంలోకి పంపించారన్నారు. రామగిరి పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంధోబస్తు నిర్వహించారు.

# ఇండస్ వ్యాలీ సీడ్స్ వారి రైతు పంట క్షేత్ర ప్రదర్శన

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారం గ్రామంలో ఇండస్ వాలి వారి హనుమాన్,ఇండస్ 101 ఏనుగు జోగిరెడ్డి,బందెల సురేష్ రైతుల పొలాలలో ప్రదర్శన చేశారు.వన్ జీరో వన్ రకం అధిక దిగుబడి వస్తాయి అని రైతులు ఈ సందర్భంగా తెలియజేశారు.రైతులకు అధిక దిగుబడి రావడానికి చీడలు నుంచి ఏ విధంగా రక్షించుకోవాలో పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరాఘవేంద్ర ఆగ్రో ఏజెన్సీస్,సత్యం,డీలర్ నవదుర్గ నవీన్,కంపెనీ ప్రతినిధులు,శ్రీనివాస్‌రెడ్డిలక్ష్మణ్,గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంగేజ్మెంట్ లో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

రామగిరి ప్రభాత వార్త



రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పొన్నం మంజుల శ్రీనివాస్ గౌడ్ ల కూతురు శివాణిఅజిత్ ల ఎంగేజ్మెంట్ కార్యక్రమం సెటినరీకాలనీ లోని సి ఈ ఆర్ క్లబ్ లో ఆదివారం జరిగింది. ఈ శుభకార్యం లో పాల్గొని కాబోయే నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న,నాగేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్,మారుకొండ సంతోష్,గిరవేన ప్రవీణ్,బండారి శివ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డిపై జగిత్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**మాజీ సిఎం కేసిఆర్‌ను సిఎం రేవంత్‌రెడ్డి తిట్టడం సరికాదు**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకున్న హామీలను నెరవేర్చాలి**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మాజీ సిఎం కెసిఆర్‌ను సిఎం రేవంత్‌రెడ్డి ఇష్టమొచ్చినట్లు తిట్టడం సరికాదని బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను మూసి ప్రక్షాళన పేరుతో అసభ్య పదజాలంతో దూషించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులతో కలిసి ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసిన జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్. విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడి ప్రాణాలు పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన మా నాయకుడు, బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఉద్దేశించి ఇటీవల మూసి పాదయాత్ర సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు నోటికొచ్చినట్లు మాట్లాడుతూ బుల్డోజార్లతో తొక్కిస్తామని మాట్లాడిన మాటలు ప్రజలందరూ గమనిస్తున్నారని స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఏ ప్రధానమంత్రి ఏ ముఖ్యమంత్రి ఇటువంటి మాటలు మాట్లాడిన వారు లేరని మూసి ప్రక్షాళన ఎవరు వద్దు అంట లేరు. అక్కడ నివసించే వారికి న్యాయం చేయాలని హైడ్రా పేరుతో ఇళ్లు కులగొట్టడం పేద ప్రజలు అప్పు చేసి కొనుకున్న ఇళ్లను కులగొట్టి ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి మాజీ ముఖ్యమంత్రిని ఇష్టానుసారంగా పదజాలం వాడటం పట్ల రేవంత్‌రెడ్డి ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, మాజీ ఎఎంసి చైర్మన్ శీలం ప్రియాంక, జగిత్యాల రూరల్ అధ్యక్షులు అయిల్నేని ఆనంద్‌రావు, జగిత్యాల అర్బన్ అధ్యక్షులు తుమ్మ గంగాధర్, సారంగాపూర్ అధ్యక్షులు తెలు రాజు, రాయికల్ అధ్యక్షులు బర్కం మల్లేశం, రాయికల్, పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్, అర్బన్ యూత్ అధ్యక్షులు సన్నిత్‌రావు, రూరల్ మండల సమన్వయ కమిటీ నాయకులు గంగారాం, మైనార్టీ నాయకులు రిజ్వాన్, నాయకులు నీలి ప్రతాప్, గాజుల శ్రీనివాస్, వీరవేణి సాయి, కోటగిరి సుమన్, ెంహ్మాన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అండగా ఉంటుంది తెలంగాణలో పెట్టుబడులు పెట్టడండి

**- మలేషియాలో ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మలేషియాకు చెందిన పలువురు పారి శ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి రావాలని తెలంగాణకు పెట్టుబడుల పెట్టడానికి వచ్చే వారికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మలేషియా తెలుగు ఆటా దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనటానికి వెళ్లిన సందర్బంగా ఆదివారం మలేషియాలోని కౌలాలంపూర్‌లో పలువురు పారిశ్రామిక వేత్తలతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచ నలుమూలల నుండి వ్యాపార వేత్తలు వస్తున్నారని వారికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహాకారం అందిస్తుందని అన్నారు. తన 25 సంవత్సరాల రాజకీయ జీవితానికి చేయూత నందించిన ప్రతి ఒక్కరికి



ముఖ్యంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహూల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు నలుగురు ముఖ్యమంత్రులు, కా ంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మలేషియాలోని పారిశ్రామిక వేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కోరారు.

# జనజీవనానికి.. ఆటంకం కల్పిస్తే.. చట్టపరమైన చర్యలు తప్పవు

**ఎసిపి శ్రీనివాస్‌జీ**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో జనజీవనానికి ఎంతమాత్రం ఆటంకం కల్గిన, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ శ్రీనివాస్‌జీ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో హెచ్చరించారు. దూరదృష్టవశాత్తు శనివారం హుజురాబాద్ పట్టణంలో జరిగిన ధర్నా, రాస్తారోకో వల్ల ఎంతో మంది సామాన్య జనానికి ఆసుపత్రులకు వెళ్లే వారికి, ఎమర్జెన్సీ అంబులెన్స్‌లలో వెళ్లే వారికి, ఇతరత్ర కుటుంబ పనులపై ప్రయాణించే వారికి తీవ్రం ఇబ్బందులు కలిగాయని, దీనితో శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడుతున్నదని, ఇకపై ఎవరైన అనుమతులు లేని, ధర్నాలు, రాస్తారోకోలు, చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై భారత ప్రభుత్వం ఇటీవల రూపొందించిన కొత్త చట్టాల ప్రకారం చట్ట పరిధిలో కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎసిపి శ్రీనివాస్‌జీ హెచ్చరించారు. శనివారం జరిగిన సంఘటనల వల్ల అనేక సమస్యలు తలెత్తడం జరిగిందన్నారు. అదే విధంగా పౌరులు ఎవరైన ఎలాంటి అనుమతులు, పర్మిషన్లు లేకుండా సభలు, సమావేశాలు హైవే రహదారులపై రాస్తారోకోలు, ఇతరత్ర మార్గాల మీద అక్రమంగా గుమిగూడి ధర్నాలు చేయరాదని, ఎవరైన ఎలాంటి పర్మిషన్లు లేకుండా సభలు, సమావేశాలు రహదారులపై నిర్వహిస్తే ప్రజా శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతుందని, అలాంటి వారు ఎవరైన నిబంధనలు ఉల్లఘించి ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎసిపి హెచ్చరించారు. నిబంధనలకు విరుద్దంగా ఎవరైన వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారినైన చట్టానికి కట్టుబడి ఉపేక్షించబోమని ఎసిపి శ్రీనివాస్‌జీ వెల్లడించారు. ప్రజాశాంతిభద్రత పరిరక్షణ విషయంలో కరీంనగర్ కమీషనరేట్ పోలీస్ అధికారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎసిపి శ్రీనివాస్‌జీ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి - కొనుగోలు కేంద్రాల పరిశీలన**



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సిరిసిల్ల ఆర్డీవో కె. వెంకట ఉపేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పలు కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించిన ధాన్యానికి ప్రభుత్వం తగిన గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. దళారులకు విక్రయిస్తే సరైన గిట్టుబాటు ధర కల్పించరని దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న కొనుగోలు తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ లగిశెట్టి భూపతిలతో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్,
ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్,
అంతర్గాం, రామగుండం,
జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364